Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 36 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 25 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




## మద్యం కుంభకోణం.. ప్రజలకు జగన్ సూటిగా సమాధానం చెప్పాలి

గన్నవరం: వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక కుట్రలను పూర్తిగా వెలికితీయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఇది ఓ ఆర్థిక నేరమని.. బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్‌ను నిలిపివేశారని ఆరోపించారు. ప్రజలకు మాజీ సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. 'మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగిందని అర్థమవుతోంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలోనూ కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారు. రూ.3500 కోట్ల మద్యం స్కాం మాత్రమే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలని క్యాష్‌తోనే అమ్మకాలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి విచారణ జరగాలి. నాన్ డ్యూటీ పేమెంట్‌లు మొత్తం బ్లాక్‌లో జరిగాయి. బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను ఎందుకు ప్రోత్సహించారు?ఇదంతా కుట్రతో జరిగింది. ఐదేళ్లలో 30లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయి. 30వేల మందికి పైగా చనిపోయారు. సిట్, సీఎం చంద్రబాబు ఈ అంశాలపై దృష్టి పెట్టాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలి. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉంది. జగన్ కూడా వీటికి సమాధానం చెప్పాలి. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ద్వారానే మద్యం అమ్మకాలు ఎందుకు చేశారో ప్రజలకు తెలపాలి. ఆయన తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే తరచూ చెబుతున్నారు. రుషికొండను ఎందుకు తవ్వారో ఇంతవరకు సమాధానం చెప్పలేదు.



## ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాకర్చరింగ్ పాలసీ



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. దాదాపు 40కి పైగా అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చిస్తున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాకర్చరింగ్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. రెండు ఎస్ఐపీబీ సమావేశాల్లో వివిధ సంస్థల ఏర్పాటుకు ఆమోదించిన రూ.50వేల కోట్లకు పైగా పెట్టుబడులపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. రాజధాని అమరావతిలో వివిధ నిర్మాణాలకు సంబంధించి సీఆర్‌డీఏ అథారిటీ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలుపనున్నట్లు తెలుస్తోంది. సీఆర్‌డీఏతో పాటు మెట్రోపాలిటన్, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చే ప్రక్రియకు కేబినెట్ చట్ట సవరణలు చేయనున్నట్టు సమాచారం. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గంసవరణలు చేయనున్నట్టు చేయనున్నట్లు తెలుస్తోంది.

## క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఏఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు.



## ఎపిలో పెట్టుబడుల వెల్లువ

- రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు
- క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
- స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం

నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



2లో..

## బిఆర్ఎస్,కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం

ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు



## తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్**

పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కేటీఆర్ కలిశారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు





**అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు**

**ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష**

న్యూఢిల్లీ: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే

ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు.



2లో..



2లో..

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం

కెఐఆర్‌ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

న్యూఢిల్లీ: తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ,



ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.

దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా..

. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ-గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

# ఎపిలో పెట్టుబడుల వెల్లువ

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు-, పట్టణాల్లో రెండు సెంట్లు- ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందనిసీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి

అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, మంత్రుల పనితీరుపై కేబినెట్‌లో చర్చించారు.. గ్రీన్ హైడ్రోజెన్ డిక్లరేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. నవంబర్‌లో 8 క్వి.. బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించనున్నట్టు- కేబినెట్‌లో తెలియజేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. దేశంలోనే తొలిసారి అమరావతిలో ఇది ఆవిష్కరిస్తున్నట్టు- వెల్లడించారు.. ఇక, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో.. విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.. అందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధిపొందాయి. ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా విధానాన్ని రూపొందించాం. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ- సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలికి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు- చేయనుంది. మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# రష్యాలో ఘోర విమాన ప్రమాదం

## గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం

## 49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు

మాస్కో: రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు- వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు- అధికారులు నిర్ధరించారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?



రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఅలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా

విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

హైదరాబాద్: శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు- తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పీఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు- ఇటు- తెలంగాణ అటు- ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

# ముంబయి బాంబు పేలుళ్ల కేసు

## మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ: 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులను జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆఃూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది.

# గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం



భద్రాచలం: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు



హైదరాబాద్,: తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటు-న్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయట పెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు- వృథా చేసినట్లు- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటి-కై-నా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక



## రేట్లు తగ్గించేందుకు..

గత ఏడాది క్రితం 24 క్యారెట్ల బంగారం రేటు రూ. 58,500 వద్ద ఉండగా అది ఇప్పుడు రూ. 78,700 దాటింది. అందుకు చాలా కారాణాలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదల, భౌగోళిక పరిస్థితులు, దేశాల మధ్య ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకుల పాలసీల వంటివి చాలా అంశాలు ఉంటాయి. ఇక పండగలు, పెళ్లిళ్లు, శుభకార్యాల వంటి ప్రత్యేక సందర్భాల్లో గిరాకీ పెరిగి బంగారం ధరలు మరింత పెరుగుతా యి. ఈ క్రమంలో బంగారం ధరల అంశం లోక్‌సభను తాకింది. బంగారం ధరలు తగ్గిం చేందుకు కేంద్రం ఏమైనా చర్యలు చేపట్టిం దా? అని ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిచ్చారు. ' కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే యూనియన్ బడ్జెట్ 2024-25 లోనే బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. బంగారం, ఆభారణాల లో దేశీయ విలువ జోడింపును పెంపొం దించడం, వినియోగదారులకు బంగారాన్ని మరింత సరసమైన దిగా చేయడమే ఈ నిర్ణయం లక్ష్యం.' అని తెలిపారు. బంగారం ధరల పెరుగుద ‌లను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని తెలిపారు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి. కానీ, పండగల డిమాండ్‌పై ధరల పెరుగుదల ప్రభావంపై ఎలాంటి కచ్చితమైన అంచనాలు వేయలేదని పేర్కొన్నారు. అలాగే బంగారం ధరల కట్టడి చర్యలు చేపట్టాలనే ఎలాంటి ప్రణాళికలు లేవని స్పష్టం చేశారు.

# జనవరి 31 వరకు గడువు పెంపు..




ప్రత్యక్ష పన్ను వివాదాల్ని పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పించేలా తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ పథకం కింద ట్యాక్స్ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన గడువును మరోసారి కేంద్రం పొడిగించింది. డిసెంబర్ 31వ తేదీ వరకు ఉన్న గడువును జనవరి 31 వరకు పొడిగిస్తున్నట్లు ఆదాయపు పన్ను శాఖ సోమవారం ఓ ప్రకటన చేసింది. ఆ వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

ప్రత్యక్ష పన్ను చెల్లింపులకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ మొత్తంలో ట్యాక్స్ చెల్లించేందుకు పన్ను చెల్లింపుదారులకు మరో అవకాశం కల్పించింది. ప్రత్యక్ష పన్ను చెల్లింపుల వివాదాల పరిష్కారం కోసం తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ స్కీమ్- 2024 గడువును పొడిగిస్తున్నట్లు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం ప్రకటించింది. డిసెంబర్ 31తో ముగుస్తున్న ఈ గడువును జనవరి 31, 2025 వరకు పొడిగిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకట చేసింది. దీంతో ఆదాయపు పన్ను చెల్లింపులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి మరో అవకాశం లభించినట్లయింది. ఒక వేళ గడువు పొడిగించకుంటే స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 10 శాతం అదనపు ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024కి దరఖాస్తు చేసుకోని ట్యాక్స్ పేయర్లకు ఇది బిగ్ రిలీఫ్ అని పన్ను అధికారులు చెబుతున్నారు.

'ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం 1961లోని సెక్షన్ 90లోని టేబుల్ కాలమ్ 3 ప్రకారం చెల్లించాల్సిన పన్నును నిర్ధారించేందుకు డైరెక్ట్ ట్యాక్స్ వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024 గడువును డిసెంబర్ 31, 2024 నుంచి జనవరి 31, 2025కు పొడిగిస్తున్నాం. డైరెక్ట్ ట్యాక్స్ వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024లోని సెక్షన్ 97, సబ్ సెక్షన్ 2కి దఖలు పడిన అధికారల మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్స్ సీబీడీటీ ఈ నిర్ణయం తీసుకుంది.' అని డిసెంబర్ 30, 2024 రోజున ఓ సర్క్యూలర్ జారీ చేసింది ఆదాయపు పన్ను శాఖ.

వారిపై 10 శాతం అదనపు పన్ను

వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024 కోసం దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 31, 2025 వరకు అవకాశం లభించింది. ఆలోపు అప్లై చేసుకున్నట్లయితే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 90 టేబుల్ కాలమ్ 3 ప్రకారం పన్ను ఎంత చెల్లించాలి అనేది నిర్ణయిస్తారు. కానీ, ఫిబ్రవరి 1, 2025 తర్వాత దరఖాస్తు చేసుకున్నట్లియితే కాలమ్ 4 నిబంధనల ప్రకారం పన్ను లెక్కింపు చేస్తారు. జనవరి 31లోపు దరఖాస్తు చేస్తే వివాదంగా మారిన పన్ను, వడ్డీ, పెనాల్టీ (కొత్త అప్పిలేట్ ప్రకారం)తో మొత్తంగా 100 శాతం మాత్రమే వివాదం ఉన్న ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అదే ఫిబ్రవరి 1 తర్వాత అయితే అదనంగా 10 శాతం అంటే 110 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. అదే పాత అప్పిలేట్ నిబంధనల ప్రకారం అయితే ఫిబ్రవరి నుంచి 20 శాతం అదనంగా ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది.

వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024లో రెండు ఫారాలు ఉంటాయి. ఫారమ్-1 అనేది ట్యాక్స్ పేయర్లు తమ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనుకుంటున్నామే తెలిపేందుకు ఉపయోగిస్తారు. ఇక ఫారమ్-2 అనేది ఫారం 1 ప్రకారం ఆదాయపు పన్ను శాఖ జారీ చేసే సెటిల్మెంట్ సర్టిఫికెట్. ట్యాక్స్ పేయర్లు విజయవంతంగా ట్యాక్స్ చెల్లింపులు చేసిన తర్వాత దీనిని జారీ చేస్తారు. జనవరి 31వ తేదీలోపు ఫారమ్ 1 సబ్మిట్ చేసినట్లయితే వారు అదనంగా 10 శాతం ట్యాక్స్ చెల్లించనక్కర్లేదు. అయితే, ఫారమ్ 2 జారీ చేసిన 15 రోజుల్లోపు అందులో సూచించిన ట్యాక్స్ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది.

## క్రెడిట్ కార్డుతో రెంట్ కడితే..

ప్రస్తుతం డిబిట్ కార్డుల కంటే క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంకులు సులభంగా క్రెడిట్ కార్డులు జారీ చేస్తుండడం, పలు ప్రత్యేక ప్రయోజనాలు ఉండడం వంటి కారణాలతో ఎక్కువ మంది వీటిని తీసుకుంటున్నారు. ఇక షాపింగ్, డైనింగ్, బిల్ పేమెంట్లకు విరివిగా వాడేస్తున్నారు. అయితే ఈ మధ్య కాలంలో ఇంటి అద్దె చెల్లింపులకు సైతం క్రెడిట్ కార్డు వినియోగిస్తున్నారు. నగదు కొరత ఉన్న సందర్భంలో క్రెడిట్ కార్డులు వినియోగించుకోవడం సహజమే. కానీ, కొందరు చేతిలో డబ్బులు ఉన్నా రెంట్ పేమెంట్ ఆప్షన్ వినియోగించుకుంటున్నారు. మరి రెంట్ పేమెంట్ల కోసం క్రెడిట్ కార్డులు ఉపయోగిస్తే ఎలాంటి లాభనష్టాలు ఉంటాయో తెలుసుకుందాం.

క్రెడిట్ కార్డుతో రెంట్ పే చేస్తే లాభాలు..

రెంట్ పేమెంట్ చేసేటప్పుడు క్రెడిట్ కార్డులను బట్టి క్యాష్ బ్యాక్‌లు, ట్రావెల్ పాయింట్లు వంటి రివార్డ్స్ లభిస్తాయి. అయితే, కార్డు, బ్యాంకును బట్టి మారుతుంటాయి. క్రెడిట్ కార్డు ద్వారా పెమెంట్ చేసి ఆ బిల్లు చెల్లించేందుకు 20- 45 రోజుల వరకు గడువు ఉంటుంది. ఎలాంటి వడ్డీ ఉండదు. ఈలోగా తిరిగి చెల్లించేస్తే సరిపోతుంది. ఆ వ్యవధిలో చేతిలో ఉన్న డబ్బులను ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. క్రమంగా క్రెడిట్ కార్డు ద్వారా రెంట్ చెల్లిస్తే దీర్ఘకాలంలో మంచి క్రెడిట్ స్కోర్ నిర్మించుకునే అవకాశం ఉంటుంది. చేతిలో డబ్బులు లేని సమయంలో క్రెడిట్ కార్డ్ రెంట్ పేమెంట్ ఆప్షన్ ఉపయోగపడుతుంది. దీంతో ఇంటి ఓనర్‌కు సకాలంలో రెంట్ ఇచ్చినవారమవుతాం.

**ఈ నష్టాలూ ఉంటాయ్..**

క్రెడిట్ కార్డు ద్వారా రెంట్ పేమెంట్ చేస్తే థర్డ్ పార్టీ యాప్స్ కొంత ఛార్జీలు వసూలు చేస్తుంటాయి. దీంతో పాటు కొన్ని బ్యాంకులు సైతం రెంట్ పేమెంట్లపై 1 శాతం మేర ఫీ వసూలు చేస్తున్నాయి. ఇది అదనపు భారమేనని చెప్పాలి. ఇక రెంట్ చెల్లించి ఏదైనా కారణంతో సకాలంలో క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే దాదాపు 30-42 శాతం వరకు వడ్డీ పడుతుంది. మరోవైపు క్రెడిట్ స్కోర్ లెక్కించడంలో క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో కీలకంగా మారుతుంది. అది 30 శాతం లోపే ఉండాలని నిపుణులు సూచిస్తుంటారు. ఒక వేళ రెంట్ పేమెంట్లతో పెద్ద మొత్తంలో పేమెంట్లు చేస్తే యుటిలైజేషన్ రేషియోపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. సీయూఆర్ రేషియో 30 శాతం మించితే క్రెడిట్ స్కోర్ పై ప్రభావం పడుతుంది. అలాగే క్రెడిట్ కార్డు ఉంది కదా అని చేతిలో ఉన్న డబ్బులను ఇతర అవసరాలకు వాడుకుంటుంటారు. దీంతో ఆర్థిక క్రమ శిక్షణ దెబ్బతింటుంది.

క్రెడిట్ కార్డుతో రెంట్ పేమెంట్ చేసేటప్పుడు ఎలాంటి లాభాలు ఉన్నాయి? నష్టాలను మించే రివార్డులు లభిస్తున్నాయా? అనే విషయాలు చూడాలి. మంచి రివార్డులు వస్తాయని అనుకుంటేనే రెంట్ పేమెంట్ చేయడం మంచిది. నగదు లేని సందర్భాల్లో, క్రెడిట్ కార్డ్ టార్గెట్ చేరుకునేందుకు వాడితే ప్రయోజనకరమే. కానీ, డబ్బులు అవసరమైన ప్రతి సారీ క్రెడిట్ కార్డు వాడేస్తే అప్పుల ఊబిలో కూరుకుపోవచ్చు. క్రెడిట్ కార్డును ఎంతో క్రమశిక్షణగా ఉపయోగించాలి. అప్పుడే ప్రయోజనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# సుకన్య సమృద్ధి ఇన్వెస్టర్లకు బ్యాడ్‌న్యూస్..

చిన్న మొత్తాల పొదుపు పథకాలకు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ప్రస్తుత త్రైమాసికం డిసెంబర్ 31తో ముగిసిన నేపథ్యంలో.. జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. ఇందులో సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్స్ వంటివి ఉన్నాయి. చివరగా 2023 డిసెంబర్ నెలలో .. జనవరి- మార్చికిగానూ రెండు పథకాల వడ్డీ రేట్లు పెంచింది. మనం పెట్టుబడులు పెట్టేందుకు ఎన్ని ఆప్షన్లు ఉన్నా.. ఇప్పటికీ పోస్టాఫీస్ పథకాలు లేదా స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య ఎక్కువే. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది. నిర్దిష్ట వడ్డీ రేటు ప్రకారం గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. ఎలాంటి రిస్క్ ఉండదని చెప్పొచ్చు. చిన్న మొత్తాల్లో కూడా డిపాజిట్లు చేయొచ్చు. లాంగ్ రన్‌లో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించే ఎన్నో స్కీమ్స్ ఇందులో ఉన్నాయి. ఇంకా ప్రతి 3 నెలలకు ఓసారి ఇక్కడ వడ్డీ రేట్లను కేంద్రం సమీక్షించి.. పెంచడం లేదా తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా.. అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ముగిసిన నేపథ్యంలో.. జనవరి- మార్చి క్వార్టర్‌కు గానూ.. ఈ పోస్టాఫీస్ పథకాల కొత్త వడ్డీ రేట్లను ప్రకటించింది. అయితే మరోసారి నిరాశే ఎదురైంది. వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది. దీంతో వడ్డీ రేట్లు పెరుగుతాయని ఆశలు పెట్టుకున్న వారికి మరోసారి నిరాశ ఎదురైంది. ఈ పోస్టాఫీస్ పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ అత్యంత ఆదరణ పొందిందని చెప్పొచ్చు. దీంట్లో వడ్డీ రేటు మాత్రం ప్రస్తుతం వార్షిక ప్రాతిపదికన 7.10 శాతంగా ఉంది. ఇది ఎప్పటినుంచో పెరుగుతుందన్న వాదన వినిపించినా.. పెరగట్లేదు. కొత్త సంవత్సరం వేళ ఇక్కడ వడ్డీ రేట్లు పెరుగుతాయని చూసిన వారికి నిరాశే కలిగింది. చివరిసారి కేంద్రం.. 2024 జనవరి- మార్చి త్రైమాసికంలో సుకన్య సమృద్ధి పథకం, మూడేళ్ల టెన్యూర్ పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ పథకం రేట్లను మాత్రమే పెంచింది. తర్వాత అప్పటినుంచి దాదాపు ఏడాది గడుస్తున్నా ఒక్క పథకం వడ్డీ రేటును కూడా మార్చలేదు.

'పీపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన వంటి స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ వడ్డీ రేట్లు.. జనవరి- మార్చి క్వార్టర్‌కు యథాతథంగానే ఉండనున్నాయి.' అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్పినట్లు పీటీఐ ద్వారా తెలిసింది.

మరోవైపు ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న సుకన్య సమృద్ధి యోజన సహా సీనియర్ సిటిజెన్ల కోసం ఉన్న సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు ప్రస్తుతం 8.20 శాతంగా ఉండగా.. ఇదే అత్యధికం అని చెప్పొచ్చు. అయితే కొన్ని త్రైమాసికాలుగా ఈ పథకాల్లో వడ్డీ రేట్లు ఏం మారట్లేదు. పీపీఎఫ్‌లో ఆర్థిక సంవత్సరంలో కనీసం



రూ. 500 ఇన్వెస్ట్ చేయొచ్చు. వరుసగా 15 ఏళ్లు కట్టాలి. సుకన్య సమృద్ధి యోజనలో మాత్రం రూ. 250 తోనే అకౌంట్ తెరవొచ్చు. వీటిల్లో గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. లో కూడా కనీసం రూ. 1000 ఉంటే చాలు. గరిష్ఠంగా రూ. 30 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. పాత పన్ను విధానంలో వీటిల్లో ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు.

# ఒకప్పుడు కూలీ, ఇప్పుడు లాటరీ కింగ్..

లాటరీ బిజినెస్‌లో అవకతవకలు చేసిన ఆ వ్యక్తి ఏకంగా లాటరీ కింగ్‌గా ఎదిగాడు. ఇక లాటరీ బిజినెస్‌లో ఏటా రూ.15 వేల కోట్ల టర్నోవర్ జరిపినట్లు అధికారులు గుర్తించారు. అయితే అతడి బిజినెస్‌లో అవకతవకలు గుర్తించడంతో రంగంలోకి దిగిన ఈడీ అధికారులు సంచలన విషయాలు కనుగొన్నారు. ఆ లాటరీ కింగ్‌కు చెందిన రూ.1000 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్.. వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్-ఈడీ అధికారుల దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని నెలల క్రితం ఎలక్షన్ బాండ్ల సమాచారం బయటికి వచ్చి సమయంలో లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. వివిధ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో ఈ లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్.. ఏకంగా 5 ఏళ్లలోనే రూ.1300 కోట్లు వివిధ రాజకీయ పార్టీలకు అందించాడు. ఇదంతా లాటరీ బిజినెస్‌తో సంపాదించిందే కావడం గమనార్హం. అయితే లాటరీ బిజినెస్‌లో మోసాలకు పాల్పడి వేల కోట్ల సంపదను కూడబెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఒక్క ఏడాదిలోనే రూ.15 వేల కోట్లు సంపాదించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ దాడులతో శాంటియాగో మార్టిన్ ఆస్తులు, మోసాలు మొత్తం వెలుగులోకి వచ్చాయి.

ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించిన శాంటియాగో మార్టిన్.. లాటరీల పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో 2014లో దీనిపై సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆ తర్వాత 2018లో శాంటియాగో మార్టిన్ సహా ఆయన బంధువులు,



ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్‌లో పనిచేసిన ఉద్యోగులపై ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఇటీవల అతడి రూ.1000 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ క్రమంలోనే మరింత లోతైన దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు బయటికి వచ్చాయి. లాటరీ బిజినెస్‌లో వచ్చిన అక్రమ సొమ్ముతో ఆస్తులు కొనేందుకు శాంటియాగో మార్టిన్ ఏకంగా 350కి పైగా బోగస్ కంపెనీలను ప్రారంభించినట్లు తేలింది. అంతేకాకుండా ఎన్నో కార్లు కొనుగోలు చేశాడు. లాటరీ టికెట్లు కొనే వారికి కచ్చితంగా లాటరీ తగిలే టికెట్లను విక్రయించి.. వారి నుంచి ఆస్తులను కొనుగోలు చేసేవాడని దర్యాప్తులో ఈడీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా.. తన బంధువులు, ఫ్రెండ్స్‌ను లాటరీ డిస్ట్రిబ్యూటర్లుగా నియమించాడు. వీళ్లు ప్రైజ్ విన్నింగ్ లాటరీ టికెట్లను తమ వద్దే ఉంచుకుని మిగతా టికెట్లను మాత్రమే అమ్మేవారు.

ఈడీ అధికారుల తనిఖీల్లో అలాంటి వందలాది టికెట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ఈడీ అటాచ్ చేసిన ఆస్తుల్లో కొన్నింటిని శాంటియాగో మార్టిన్ అమ్మేసినట్లు అధికారులు గుర్తించారు. లాటరీ టికెట్లు విక్రయించి.. ఫ్యూచర్ గేమింగ్ సంస్థ ఏడాదికి రూ.15వేల కోట్ల ఆదాయాన్ని పొందినా.. ప్రభుత్వానికి మాత్రం చాలా తక్కువ మొత్తంలో లాభాలను చూపించిందని ఈడీ వర్గాలు తెలిపాయి. ఇక ఈ ఫ్యాచర్ గేమింగ్ కంపెనీకి సిక్కిం ప్రభుత్వ లాటరీ స్కీమ్ నుంచే భారీగా లాభాలు వచ్చాయని.. ఆ తర్వాత స్థానంలో పశ్చిమ బెంగాల్ ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

భారత్‌కు పొరుగున ఉన్న మయన్మార్‌లో సాధారణ కూలీ అయిన శాంటియాగో మార్టిన్.. 1988లో భారత్‌కు వచ్చాడు. తమిళనాడులో లాటరీ వ్యాపారం ప్రారంభించి కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు విస్తరించాడు. ఆ తర్వాత ఈశాన్య భారతదేశానికి మారిన శాంటియాగో మార్టిన్.. అక్కడ ప్రభుత్వ లాటరీ స్కీమ్‌లతో బిజినెస్ మొదలుపెట్టాడు. కొన్నేళ్లకు భూటాన్, నేపాల్‌లోనూ తన బిజినెస్‌లను విస్తరించాడు. ఆ తర్వాత స్థిరాస్తి, నిర్మాణ, టెక్స్‌టైల్, ఆతిథ్య రంగాల్లోకి అడుగుపెట్టి.. ఫ్యూచర్ గేమింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించాడు. ఈ సంస్థకు వరల్డ్ లాటరీ అసోసియేషన్‌లో సభ్యత్వం కూడా ఉండటం గమనార్హం. ఈ కంపెనీ ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినో వంటి వాటిని కూడా నిర్వహిస్తుంది. ఇక ఈ సంస్థ నుంచి వచ్చిన డబ్బుతో 2019-2024 మధ్య రూ.1300 కోట్ల ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి.. వివిధ పార్టీలకు విరాళంగా ఇచ్చినట్లు ఇటీవల వెల్లడైంది. డీఎంకే, టీఎంసీ వంటి పార్టీలకు రూ.వందల కోట్ల విరాళాలను శాంటియాగో మార్టిన్ అందినట్లు తెలిసింది.

## ప్రాణాలు తీసిన పబ్జీ..

పబ్జీ గేమ్ ముగ్గురు పిల్లల ప్రాణాలు తీసింది. రైలు పట్టాలపై కూర్చొని.. చెవిలో హెడ్‌ఫోన్స్ పెట్టుకుని.. పక్కన ఏం జరుగుతుందో తెలియకుండా లోకాన్ని మరిచిపోయిన ఆ ముగ్గురు బాలురు.. క్షణాల్లోనే లోకాన్ని విడిచివెళ్లిపోయారు. పట్టాలపై పబ్జీ గేమ్ ఆడుతుండగా.. వేగంగా వచ్చిన రైలు వారిని ఢీకొట్టడంతో ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకుని.. ఆ ముగ్గురు బాలుర ఆచూకీ గుర్తించి.. వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

పబ్జీ గేమ్. ఇది సరదాగా ఆడే ఆట అయినప్పటికీ.. ఈ పబ్జీ గేమ్‌కు బానిసైన వారి పరిస్థితి ఎలా ఉండేదో మనం ఇప్పటికే చాలా సంఘటనల్లో చూశాం.

పగలు, రాత్రి తేడా లేకుండా పబ్జీ గేమ్ ఆడుతూ.. అందులోనుంచి బయటికి రాలేక అదే ఉచ్చులో చిక్కుకున్న వారిని మనం చాలా మందిని చూశాం. అయితే తేజాగా ఇదే పబ్జీ గేమ్ ముగ్గురు బాలుర ప్రాణాలు తీసింది. చెవిలో ఇయర్ ఫోన్స్ పెట్టుకుని.. రైలు పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతున్న ముగ్గురు బాలురను అటు వైపు పట్టాల పైనుంచి వచ్చిన రైలు ఢీకొనడంతో వారు స్పాట్‌లోనే మృతిచెందిన ఘటన బీహార్‌లో సంచలనంగా మారింది. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు, రైల్వే సిబ్బంది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పిలుపునిచ్చారు.

పాట్నాలోని పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు బాలురు.. నార్కటియాగంజ్-ముజఫర్‌పూర్ రైల్వే మార్గంలో పట్టాలపై కూర్చున్నారు. అయితే వారు పబ్జీ ఆడుతుండగా అదే మార్గంలో వచ్చిన రైలు.. వారిని ఢీకొట్టుకుంటూ వెళ్లింది. దీంతో వారు ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వారు ముగ్గురు చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకొని ఉండడం వల్ల.. పట్టాలపై వస్తున్న రైలును వారు గమనించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ రైలు ప్రమాదంలో చనిపోయిన వారిని ఫర్కాన్ ఆలం, సమీర్ ఆలం, హబీబుల్లా అన్సారీగా గుర్తించినట్లు తెలిపారు.

ఇక ఆ ముగ్గురు బాలుర మృతికి సంబంధించిన విషయాన్ని వారి కుటుంబాలకు సమాచారం అందించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం చేసేందుకు తరలించినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు.. ఇలా సురక్షితం కాని ప్రదేశాల్లో హెడ్‌సెట్ పెట్టుకుని.. పక్కన ఏం జరుగుతుందో పట్టించుకోకుండా ఉండడం వల్ల వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలుగుతోందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు అలర్ట్‌గా ఉండాలని తల్లిదండ్రులు, అధికారులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని పోలీసులు సూచించారు.

# దుమ్మురేపిన వందేభారత్ స్లీపర్..

ప్రస్తుతం నడుస్తోన్న ఛైర్‌కార్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. రెండేళ్ల కిందట మోదీ ప్రభుత్వం వీటిని పట్టాలెక్కించింది. 100 శాతానికిపైగా ఆక్యుపెన్సీతో నడుస్తోన్న ఈ రైళ్లు.. గమ్యానికి తొందరగా చేరుస్తున్నాయి. దీంతో ఎక్కువ మంది ఇందులో ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఈ రైళ్లు 700 నుంచి 800 కిలోమీటర్ల దూరంలోని స్టేషన్ల మధ్య నడుస్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు రాబోతోంది.

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన సెమీ-హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్. ప్రస్తుతం ఛైర్‌కార్‌తోనే నడుస్తుండగా.. త్వరలోనే స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనుంది. ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ కొనసాగుతోంది. వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు చేపడుతోన్న పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగం అందుకుంది. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలు 180 కి.మీ. వేగంతో దూసుకెళ్లింది. అయితే, అంత వేగంలోనూ సీటు వద్ద ఉన్న ట్రేపై ఉంచిన గ్లాసులో చుక్క నీరు కూడా తొణకలేదు.

ప్రస్తుతం, ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా డివిజన్‌లో ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. జనవరి 1న రైలును 130 కి.మీ. వేగంతో నడిపారు. ఆ తర్వాత దీన్ని క్రమంగా 140 కి.మీ., 150 కి.మీ., 160 కి.మీ.లు పెంచారు. తాజాగా గురువారం ఈ వేగం గంటకు 180 కిలోమీటర్లకు చేరుకుంది. కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య రైలు 180 కి.మీ. వేగంతో ప్రయాణించింది. ట్రయల్ రన్‌లో సాధారణ ప్రయాణికులతో



సమానంగా ఉండే బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. ఈ ట్రయల్స్ వచ్చే నెలలోనూ కొనసాగుతాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

వాస్తవానికి డిసెంబరులోనే వందే భారత్ రైలు ట్రయల్ రన్ ప్రారంభమైంది. మధ్యప్రదేశ్‌లోని కజురహో నుంచి ఉత్తర్‌ప్రదేశ్ లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజుల పాటు స్లీపర్ రైలుకు ట్రయల్ రన్ నిర్వహించారు.

మొత్తం 16 బోగీలతో వందే భారత్ స్లీపర్ రైళ్లను నడపనున్నారు. ఇందులో 10 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ బోగీ ఉంటుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అదనంగా అందుబాటులో ఉంటాయి. మరో రెండు నెలల్లో స్లీపర్ రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్న రైల్వే శాఖ తొలి దశలో 10 రైళ్లను ప్రవేశపెట్టనుంది.

## కుంభమేళాకు వెళ్లేవారికి శుభవార్త..

ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 14 నుంచి ఫిబ్రవరి 28 వరకు 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళాకు యూపీ ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లేవారి కోసం అదనంగా మరో 26 ప్రత్యేక రైలు సర్వీసులను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ,
మచిలీపట్నం, కాకినాడ టౌన్‌బీ తెలంగాణలోని సికింద్రాబాద్, మౌలాలి జంక్షన్, వికారాబాద్ స్టేషన్ల నుంచి నడుస్తాయని తెలిపింది. జనవరి 14 నుంచి ఫిబ్రవరి 27 వరకు పలు తేదీల్లో ప్రత్యేక రైళ్లు ఆయా స్టేషన్ల నుంచి బయలుదేరుతాయని పేర్కొంది. జనవరి 14న రాత్రి 11 గంటలకు గుంటూరు-అజమ్‌గఢ్, జనవరి 16న రాత్రి 7.45 గంటలకు అజమ్‌గఢ్-విజయవాడ, ఫిబ్రవరి 5న రాత్రి 10 గంటలకు మచిలీపట్నం-అజమ్‌గఢ్, ఫిబ్రవరి 7న రాత్రి 7.45 గంటలకు అజమ్‌గఢ్-మచిలీపట్నం, ఫిబ్రవరి 15న సాయంత్రం 5.50 గంటలకు మౌలాలీ-గయ, ఫిబ్రవరి 17న రాత్రి 11.55 గంటలకు మౌలాలి-బనారస్, ఫిబ్రవరి 20న రాత్రి 8.10 గంటలకు కాకినాడ టౌన్-అజమ్‌గఢ్, ఫిబ్రవరి 22న రాత్రి 7.45 గంటలకు అజమ్‌గఢ్-విజయవాడ, ఫిబ్రవరి 19న రాత్రి 7.15 గంటలకు బనారస్-మౌలాలీ, ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 3.45 గంటలకు వికారాబాద్-గయ, ఫిబ్రవరి 20న రాత్రి 7.45 గంటలకు గయ-వికారాబాద్, ఫిబ్రవరి 5న రాత్రి 7.20 గంటలకు విజయవాడ
-గయ, ఫిబ్రవరి 7న రాత్రి 7.45 గంటలకు గయ-విజయవాడ, ఫిబ్రవరి 8న మధ్యాహ్నం 2.30 గంటలకు కాకినాడ టౌన్-గయ, ఫిబ్రవరి 10న మధ్యాహ్న ం 2.15 గంటలకు గయ-విజయవాడ, ఫిబ్రవరి 22 సాయంత్రం 4.45 గంటలకు కాచిగూడ-పట్నా, ఫిబ్రవరి 24న సాయంత్రం 5 గంటలకు పట్నా-కాచిగూడ, ఫిబ్రవరి 7న సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్-పట్నా, ఫిబ్రవరి 9న మధ్యాహ్నం 3.30 గంటలకు పట్నా-సికింద్రాబాద్ నుంచి ఈ రైళ్లు బయలుదేరు తాయని తెలిపింది.

ఉత్తేజిత దినపత్రిక

## రైతులకు కావలసిన ఎరువులు మరియు యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ ఏవో శివశంకర్ తెలిపారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జులై 24 గురువారం ఎమ్మిగనూరు మండలానికి చెందిన ఇతరత్రా గ్రామాలకు చెందిన వ్యవసాయ రైతులు కు కావలసిన యూరియా మరియు ఎరువులు ఆయా ఎస్ కాంప్లెక్స్ యూరియా డీసీ ఎంఎస్ కడిమెట్ల సొసైటీ రైతు సేవ కేంద్రాలు ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు వీటికి సంబంధించిన ధరలు ఎంఆర్పి రేటుకే రిటైల్ డీలర్లు పంపిణీ చేస్తారని వారన్నారు వీటిపై డీలర్లు అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే అనుమతులు పొందిన డీలర్లు. అధిక ధరల కు అమ్మినట్లు తెలిస్తే రైతులు వాటి గురించి మా దృష్టికి తీసుకొస్తే ఆయా లైసెన్లు రద్దు చేస్తామని షాపుల్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు గత కొద్ది రోజుల క్రితం రూ.52 లక్షల విలువ చేసే ఎరువులను సీజ్ చేశాం లైసెన్లు కూడా రద్దు చేశాము అని అన్నారు

## శ్రావణ మాస ప్రారంభం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో తెదేపా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

**. కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







మంత్రాలయం జులై 24 గురువారం శ్రావణమాసం ప్రారంభం అమావాస్య పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి తిక్కారెడ్డిప్రత్యేక ఆహ్వానం పలికి శాలువా కప్పి ప్రసాదం అందజేసి ఆశీర్వదించిన మఠం పీఠాధిపతి354 వ శ్రీ రాఘవేంద్ర స్వామి సప్తరాత్రోత్సవాలకు రావాలని పాలకుర్తి తిక్కారెడ్డి కి ప్రత్యేక ఆహ్వానం పత్రిక ఇచ్చి ఆహ్వానించిన శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు
354 వ సప్తరాత్రోత్సవలు కు జరుగుతున్న ఏర్పాట్లను మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు స్వామి తో కలిసి పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఈ కార్యక్రమంలో మఠం అధికారులు, మంత్రాలయం మండలం టిడిపి కన్వీనర్
పన్నాగా వెంకటేశప్ప స్వామి, సీనియర్ నాయకులు వ్యాసప్ప స్వామి, యల్లారెడ్డి, విజయ రామిరెడ్డి, వట్టేప్ప గారి నరసింహులు, రామకృష్ణ, హనుమంతు, బెళగల్ ప్రభాకర్ రెడ్డి,సాతునూరు ఉలిగయ్య,కంబళదిన్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించాలి: ఎంఈఓ జ్యోతి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 24**



విద్యార్థులలో మొదటి తరగతి నుంచి పఠనం, భాషణ, లేఖన, శ్రవణ నైపుణ్యాలను పెంపొందించాలని సి.బెళగల్ మండల విద్యాశాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం సి.బెళగల్ మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సృజనాత్మకత, సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు మొదటి తరగతి నుంచి పఠన నైపుణ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈనెల27,28 న క్రీడా పోటీలు

**బేతంచర్ల: ఉత్తేజిత ప్రతినిధి**



: బేతంచర్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలోఈనెల 27,28,వ తేదీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ కమిటీ గౌరీ హుస్సేన్ రెడ్డి,మారుతి శర్మ,గుండా గోపాల్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినులకు చదువుతోపాటు సాంప్రదాయంతోపాటు విద్యార్థి విద్యార్థినులు దృఢంగా ఉండడం కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో విద్యార్థి విద్యార్థినులు దాదాపు 400 నుండి 500 వరకు విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ క్రీడాలు సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల,శేషారెడ్డి ఉన్నత పాఠశాలల నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటిస్వామి,సురేష్,లక్ష్మీ నారాయణ,కందగడ్డల మాణిక్యం శెట్టి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

ముంబయి: మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని
రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

# జియోమైసోర్ సంస్థ మైనింగ్ లో అవకతవకలు

**జొన్నగిరిలో బంగారు తవ్వకాలపై కాంగ్రెస్ తీవ్ర ఆందోళన.**

**జియోమైసోర్ సంస్థ తీరుపై పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ప్రశ్నలు.**

**జియోమైసోర్ మైనింగ్ వలన ప్రాంతానికి తీవ్ర నష్టం.**

**పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు.**

**పత్తికొండ/తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



జియోమైసోర్ సంస్థ మైనింగ్ తవ్వకాలలో అవకతవకలు జరుగుతున్నట్లు స్థానిక ఆర్డీఓ భారత్ నాయక్ పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు గురువారం రోజున స్థానిక ఆర్డీఓ కార్యాలయం నందు రిమైండర్ నోట్ అందజేశారు.ఈ సందర్భంగా క్రాంతి నాయుడు ఆర్డీవో తో మాట్లాడుతూ మూడు నెలల క్రితం కూడా పలు అంశాల పైన చర్యలు చేపట్టాలని కోరగా వారు కొంత సమయం అడిగారు అని చేపట్టిన చర్యలు పైన నివేదిక ఇవ్వాలని అడగడం జరిగింది.జొన్నగిరి ప్రాంతంలోని బంగారు గనుల తవ్వకాల్లో జియోమైసోర్ సంస్థ తీరుపై పత్తికొండ కాంగ్రెస్ కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని గతంలో ప్రభుత్వం ఇచ్చిన 75% స్థానికులకు ఉద్యోగ అవకాశాల హామీ పూర్తిగా విఫలమైందని, బొల్లవానిపల్లి,ఉపర్లపల్లి,జొన్నగిరి ప్రాంతాల్లో భూస్వాధీనం,నష్టపరిహారం వ్యవహారాల్లో అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయని,తవ్వక కార్యకలాపాల వలన తాగునీటి కాలుష్యం,గ్రామాల రహదారి పరిస్థితుల దెబ్బతినడం,కార్మికులకు వైద్య సదుపాయాల లేమి వంటి సమస్యలు తీవ్రంగా కలుగజేస్తున్నాయి అని ఆయన తెలియజేశారు.అంతేకాకుండా, సౌతాఫ్రికా నుండి మైనింగ్ నిపుణులతో సందర్శించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చర్యలు,తవ్వక ప్రాంతాల పునర్వికాసం,గ్రీన్ ప్యాచ్ అభివృద్ధి, ఫారెస్ట్ అనుమతుల ప్రక్రియల్లో పారదర్శకత లేకపోవడంపై తీవ్ర సందేహాలు తలెత్తాయని,స్థానిక సబ్ కాంట్రాక్టర్ కు ప్రాధాన్యం ఇవ్వకుండా బయట కంపెనీలకు అప్పగించడం వల్ల ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి పక్కదారి పడుతోందని అన్నారు.సమస్యలపై ప్రభుత్వం మరియు జియోమైసోర్ సంస్థ తక్షణ
స్పందన ఇవ్వకపోతే,ఈ విషయాన్ని లోకాయుక్త,హైకోర్టు దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని,ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ సమష్టిగా పోరాడుతుంది అని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ క్రాంతి నాయుడు తెలియజేశారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి..!

**కూటమి ప్రభుత్వం లో ఆలయాలకు మహర్దశ**

**- ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు.**

**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూలై 24**



- కూటమి ప్రభుత్వంలో ఆలయాలకు మంచి రోజులు వచ్చాయని వైసీపీ పాలనలో తీవ్ర నిరాదరణకు గురైన దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో మహర్దశ వచ్చిందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, ధూపదీప నైవేద్యం అర్చకుల జీతబాత్యాలకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, దేవాదాయ-ధర్మాదాయ శాఖలో నవశకం ఆరంభమైందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండలం కొలనుభారతి శ్రీ సరస్వతి దేవి ఆలయం అభివృద్ధికి రూ. 96 లక్షలు, పాములపాడు మండలం మద్దూరు గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి రూ. 50లక్షలు, నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయానికి రూ. 36 లక్షలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.దేవాలయాల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

**రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు..**

నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో, సొసైటిలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎరువులు లేవని కొంతమంది రైతులను అపోహలకు గురిచేస్తున్నారని అలాంటి అపోహలు రైతులు నమ్మవద్దన్నారు. రైతులకు సరిపడా యూరియా, డిఎపి కంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా ఉన్నాయన్నారు.రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు ఎంత వరకు ఎరువులు అవసరమో అంతవరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఎవరైనా వ్యాపారులు, అధికారులు ఎరువులు లేవని కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు.

**ఎన్టీఆర్ జలాశయం కబ్జా కు మాకు సంబంధం లేదు..**

ఎన్టీఆర్ జలాశయం కబ్జాకు టీడీపీనాయకులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కొన్ని పత్రికలలో వచ్చిన అవాస్తావా వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. దేవాదాయ శాఖ వారు జలాశయం ప్రాంతంలో శ్రీ ఆంజనేయ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. దేవాదాయ భూములు దాదాపు 30ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు మా దృష్టికి వచ్చిందన్నారు.వారి ఆస్తులను వారు కాపాడుకుంటున్నారని తెలిపారు.సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, జమీల్, మహిళా
నాయకురాలు మీనాక్షి దేవి, అబ్దుల్లా, బ్రాహ్మయ్య ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి..!




**ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది.**

**నాగటూరు లో సుపరిపాలనలో తొలి అడుగు**

**హాజరైన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జులై 24 - :**

కులమత వర్గాలు, పార్టీలు చూడకుండా ప్రజలందరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అభివృద్ధితోపాటు అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగటూరు లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని గ్రామ టిడిపి నాయకులు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే జయసూర్య ప్రజలకు కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో తొలి అడుగు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగుతుందన్నారు.



ఏ గ్రామానికి వెళ్లిన, ఏవార్డుకి వెళ్లిన ప్రజలు నవ్వుతూ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నడంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన కొనసాగుతుందన్నారు. రాబోయే నాలుగేళ్లలో నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి
ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి , మాజీ సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య ,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, తహశీల్దార్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి షేక్షావలి, వెలుగు ఏపీయం శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనురాధ గ్రామ టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి అక్కర్లేదు.. నాకు మునుగోడు ప్రజలే ముఖ్యం..



మునుగోడు: ప్రజలే తనకు ముఖ్యమని, మంత్రి పదవి కన్నా వారి అభివృద్ధి ముఖ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గతంలో ఎల్బీ నగర్ నుండి పోటీ చేస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పినా, మునుగోడు ప్రజల కోసం ఆ ఆఫర్ ను తిరస్కరించానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు.

కొద్దికాలంగా నిత్యం వార్తల్లో నిలుస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి కంటే మునుగోడు ప్రజలే ముఖ్యమని.. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఆఫర్ వచ్చినా తిరస్కరించినట్లు ఆయన చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నల్గొండ జిల్లా మునుగోడు మండలంలో లబ్ధిదారులకు బుధవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎల్బీ నగర్ నుంచి పోటీ చేయాలని అధిష్టానం సూచించినా, తాను మునుగోడు నుంచే బరిలోకి దిగానని చెప్పారు. నల్గొండ జిల్లా నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఉన్నారని.. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేస్తే తనకు మంత్రి పదవి ఇస్తారని ఆ నాడు కాంగ్రెస్ పెద్దలు చెప్పారని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు.

2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ జిల్లా నుంచి అందరూ ఓడిపోతే, కాంగ్రెస్ పార్టీ నుంచి తానొక్కడినే గెలిచానని రాజగోపాల్ రెడ్డి ప్రజలకు గుర్తు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా నైతిక విజయం తనదేనని, అందుకే మంత్రి పదవి కంటే తనకు మునుగోడు ప్రజలే ముఖ్యమని చెప్పారు. ఎప్పుడయినా మునుగోడు నుంచే పోటీ చేస్తానంటూ ఆయన స్పష్టం చేశారు. మునుగోడులో ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన రాజగోపాల్ రెడ్డి, అనంతరం బీజేపీలో చేరారు. అయితే బీజేపీలో తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో తిరిగి సొంత గూటికే చేరుకున్నారు.

ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తప్పుబట్టారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానంటూ రేవంత్ ప్రకటించారు. దాంతో రాజగోపాల్ రెడ్డి కౌంటర్ అటాక్ ఇస్తూ రేవంత్ ప్రకటన కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకమంటూ ట్వీట్ చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుందని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు అంటూ ఘాటుగానే ట్వీట్ చేశారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త..

తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) తన ఆదాయాన్ని పెంచుకోవడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి నూతన ప్రయోగాలు చేస్తోంది. ఈ క్రమంలో.. సూర్యాపేట డిపో భక్తుల కోసం ప్రత్యేకమైన ఆధ్యాత్మిక పర్యటన ప్యాకేజీని ప్రకటించింది. సూర్యాపేట పట్టణంతో పాటు.. పరిసర జిల్లాలోని భక్తులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఈ ప్యాకేజీలో భాగంగా.. సూపర్ లగ్జరీ బస్సు పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలకు సేవలు అందిస్తుంది.

**సూర్యాపేట నుంచి పుణ్యక్షేత్రాల యాత్ర..**

విజయవాడ (కనకదుర్గ అమ్మవారు), ద్వారకా తిరుమల, సామర్లకోట, పిఠాపురం, మంగళగిరి (పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారు), 12వ శక్తి పీఠం, సింహాచలం, శ్రీ కూర్మం, అర్సవెల్లి, వైజాగ్ నగరం, అన్నవరం వంటి పుణ్యక్షేత్రాలకు ఈ సూపర్ లగ్జరీ బస్సు సేవలు అందుబాటులో ఉంటాయి.

ఈ ప్రత్యేక యాత్ర ఆగస్టు 1వ తేదీ రాత్రి 11 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమై.. తిరిగి ఆగస్టు 4వ తేదీ రాత్రి 8 గంటలకు సూర్యాపేట బస్ స్టేషన్ చేరుకుంటుంది. ఈ టూర్ ప్యాకేజీకి అడ్వాన్స్ బుకింగ్ సౌకర్యం కూడా కల్పించారు. సూర్యాపేట నుండి పెద్దలకు ఛార్జీ రూ.3,400 కాగా, పిల్లలకు రూ.1,800 గా నిర్ణయించారు. బుకింగ్‌ల కోసం 9948303712 నంబర్‌కు ఫోన్‌పే లేదా గూగుల్‌పే ద్వారా చెల్లింపులు చేయవచ్చు అని ఆర్టీసీ ప్రకటనలో పేర్కొంది.

**ఖమ్మం జిల్లా డిపో:**

ప్రతి ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఖమ్మం కొత్త బస్టాండ్ నుండి యాదగిరిగుట్ట, స్వర్ణగిరి ఆలయాల సందర్శన కోసం డీలక్స్ బస్సు అందుబాటులో ఉంటుంది. అదే రోజు సాయంత్రం తిరిగి ఖమ్మం చేరుకుంటుంది. పెద్దలకు రూ.700, పిల్లలకు రూ.370 ఛార్జీ ఉంటుంది.

**సత్తుపల్లి డిపో:**

ప్రతి శనివారం ఉదయం 5 గంటలకు పారిజాత కొండ, ద్వారకా తిరుమల, వాడపల్లికి డీలక్స్ బస్సు సేవలు అందిస్తుంది. పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.320 ఛార్జీ ఉంటుంది.

**భద్రాద్రి కొత్తగూడెం డిపో:**

ప్రతి శుక్రవారం ఉదయం 6 గంటలకు విజయవాడ, వారాహి ఆలయం, అమరావతికి డీలక్స్ బస్సు నడుపుతున్నారు. దీనికి రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంది. ఇక్కడ పెద్దలకు ఛార్జీ రూ.600గా నిర్ణయించారు. ప్రతి శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు వాడపల్లి, ద్రాక్షారామం, ద్వారకా తిరుమల ప్యాకేజీలో డీలక్స్ బస్సు బయలుదేరుతుంది. పెద్దలకు రూ.850, పిల్లలకు రూ.470 ఛార్జీ ఉంటుంది. ఖమ్మం డీఎం (99592 25958), ఏఎం (7382858084), కొత్తగూడెం డీఎం (995 9225959), సత్తుపల్లి డీఎం (9959225962) నంబర్లను సంప్రదించవచ్చు అని అధికారులు తెలిపారు.

**200 కోట్ల ఉచిత ప్రయాణాలు..**

ఇటీవల తెలంగాణ ఆర్టీసీ మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద 200 కోట్ల ఉచిత ప్రయాణాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది.

# స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవ్వగానే..

## స్థానిక సంస్థల ఎన్నికలు ముగియాగానే వారికి సంబంధించి కీలక నిర్ణయం



తెలంగాణ: ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన వెంటనే ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన నిర్ణయం తీసుకోనున్నారు. సాధారణంగా రెండు సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల కారణంగా వాయిదా పడిన ఈ ప్రక్రియ, అక్టోబరులో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం సాధారణ బదిలీలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. పూర్తి వివరాలు మీ కోసం..

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ కీలక అలర్ట్ జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగియాగానే వారికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇంతకు ఈనిర్ణయం దేని గురించి అంటే.. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి. వాస్తవానికి ప్రభుత్వం ఈనెలలోనే ఉద్యోగుల సాధారణ బదిలీ ప్రక్రియ చేపట్టాలని భావించింది. కానీ త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. ఇబ్బంది పడాల్సి వస్తుందని భావించిన ప్రభుత్వం బదిలీల ప్రక్రియ నిర్ణయాన్ని వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది.

సాధారణంగా రెండు సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. దీనికి సంబంధించిన ఫైల్.. ఫైనాన్స్ శాఖ నుంచి సీఎంఓకు చేరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈనెలలోనే బదిలీల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ.. స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా దాన్ని వాయిదా వేశారని తెలుస్తోంది.

ఎప్పటికప్పుడు బదిలీలు చేపట్టకపోవడం వల్ల.. ప్రభుత్వంపై ఒత్తిళ్లు, పైరవీలు, సిఫార్సు లెటర్ల ఒత్తిళ్లు పెరుగుతున్నాయని భావించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇకపై ప్రతి ఏడాది సాధారణ బదిలీలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే గత సంవత్సరం జులైలో సాధారణ బదిలీలు జరిగాయి. ఇక ఈ ఏడాది జులైలో ఉద్యోగుల బదిలీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి సీఎం ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ సంబంధిత ఫైల్‌ను రెడీ చేసి ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపించినట్లు సమాచారం. సీఎం ఆమోదం తెలిపితే జులై మొదటి వారం నుంచి నెలాఖరు వరకు ఉద్యోగుల బదిలీ ప్రక్రియ నిర్వహించేవారు. కానీ ఈలోపే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు మొదలయ్యాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే ఆర్డినెన్స్ మీద గవర్నర్ సంతకం చేస్తే.. వెంటనే ఆలస్యం చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయాని ప్రభుత్వం భావిస్తోంది. ఇలాంటి సమయంలో బదిలీలు చేపడితే.. సమస్యలు వస్తాయనే కారణంతో.. ఉద్యోగుల బదిలీకి సంబంధించిన ఫైల్‌ను సీఎంఓలో పెండింగ్‌లో పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో సెప్టెంబర్ చివరి నాటికి స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఎన్నికలు ముగిశాక అనగా అక్టోబరులో జనరల్ ట్రాన్స్‌ఫర్స్ ప్రక్రియ మొదలవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు. బదిలీల కన్నా ముందు.. మల్టీజోన్-1 పరిధిలోని హెడ్‌మాస్టర్ల బదిలీలు, ప్రమోషన్లు, స్కూల్ అసిస్టెంట్ల బదిలీల ప్రక్రియను ముందుగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీలకు దరఖాస్తులు..



తెలంగాణ: కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారి దృష్టి అంతా ఇప్పుడు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలపై పడింది. వారు ఈ రెండింటికి దరఖాస్తు చేసుకునేందుకు జిల్లాలోని మండల ఆఫీసులు, పట్టణాల్లో వార్డు ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఇక్కడ క్యూలో నిల్చొని అధికారుల వద్దకు వెళ్లిన చాలా మంది వెనుదిరిగి వెళ్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కారణం తెలుసుకుందాం..

తెలంగాణలో కొత్తగా రేషన్ కార్డులు పొందిన పేద కుటుంబాలు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా లభించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ.500కు వంట గ్యాస్ సిలిండర్ ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి పరుగులు పెడుతున్నారు. గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా కలెక్టరేట్‌లు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద దరఖాస్తుదారుల రద్దీ గణనీయంగా పెరిగింది.

అయితే.. ఇక్కడ ఒక ప్రధాన అడ్డంకి ఎదురవుతోంది. ఏడాదిన్నర క్రితం ప్రజాపాలన కార్యక్రమంలో విద్యుత్, గ్యాస్ సబ్సిడీల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లభిస్తోంది. అప్పట్లో దరఖాస్తు చేసుకోని వారికి పరిస్థితి అగమ్యగోచరంగా మారి, గంటల తరబడి క్యూలో నిలబడి నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**అర్హతలు.. దరఖాస్తుల చిక్కుముడి..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల మంజూరుతో సుమారు 58,565 కుటుంబాలు ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత సాధించాయి. హైదరాబాద్ జిల్లాలో 43,115, రంగారెడ్డి జిల్లాలో 8,680, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6,770 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఈ కుటుంబాలన్నీ ఇప్పుడు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సన్నద్ధమవుతున్నాయి. దురదృష్టవశాత్తు.. ఈ కొత్తగా అర్హత పొందిన కుటుంబాలలో సగానికి పైగా గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోలేకపోయాయి. దీంతో వారి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు కావట్లేదు. ఎందుకంటే దరఖాస్తు ప్రక్రియ ప్రజాపాలన దరఖాస్తు నంబర్‌తో ముడిపడి ఉంది.

**ఆరు గ్యారెంటీల అమలులో వ్యత్యాసాలు..**

వాస్తవానికి.. ఇప్పటికే తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉండి అర్హత సాధించిన కుటుంబాలు సైతం కేవలం ఉచిత విద్యుత్‌కు మాత్రమే పరిమితమయ్యాయి. వంట గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ అందిస్తున్నప్పటికీ, మెజారిటీ బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన) కుటుంబాలకు అది వర్తించడం లేదు. ఒకే కుటుంబం గృహలక్ష్మి పథకానికి అర్హత సాధించినా.. మహాలక్ష్మి పథకానికి మాత్రం అర్హత సాధించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీంతో అనేక కుటుంబాలు పూర్తిస్థాయి బహిరంగ మార్కెట్ ధర చెల్లించి వంట గ్యాస్ సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**ఉచిత విద్యుత్ లబ్ధిదారుల వివరాలు..**

మహానగర పరిధిలో మొత్తం వంట గ్యాస్ కనెక్షన్లు సుమారు 31.18 లక్షలు ఉండగా.. అందులో కేవలం కొద్దిమందికి మాత్రమే రూ.500కు సబ్సిడీ వంట గ్యాస్ వర్తిస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం.. సుమారు 24.74 లక్షల కుటుంబాలు మహాలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్నాయి. వారిలో సుమారు 19.01 లక్షల కుటుంబాలు తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నాయి. అయితే.. పౌర సరఫరాల శాఖ గణాంకాలు సబ్సిడీ గ్యాస్ కేవలం మూడు లక్షల లోపు కనెక్షన్‌దారులకు మాత్రమే ఎంపికైనట్లు స్పష్టం చేస్తున్నాయి. ఇది మిగతా సుమారు 16 లక్షల కనెక్షన్ల లబ్ధిదారులకు సబ్సిడీ అందని ద్రాక్షగా మారింది.

ఇక గృహ విద్యుత్ కనెక్షన్లు సుమారు 52,65, 129 ఉండగా.. ప్రజాపాలనలో గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ కోసం 24 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఇందులో 11 లక్షల కుటుంబాలు మాత్రమే జీరో బిల్లుకు అర్హత సాధించాయి. మిగిలిన కుటుంబాలు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించి, ఆరు గ్యారెంటీలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పొందిన వారు ఫిజికల్ కార్డులు పొందేందుకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది.

# యువకుడిపై ట్రావెల్ బ్యాన్.. చేయని తప్పుకు జైలుశిక్ష

జగిత్యాల: అతడిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరు పేద కుటుంబ నేపథ్యం. చదువు కూడా అంతంత మాత్రమే. అందుకే ఉన్న ఊరు, తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను వదిలి వేల మైళ్ల దూరంలో తన చెమట చుక్కను పెట్టుబడిగా పెట్టి, కుటుంబానికి ఆసరాగా నిలవాలని దుబాయ్ బయలుదేరాడు. కానీ, అతని అమాయకత్వం, నమ్మకమే అతని జీవితాన్ని నడిసముద్రంలో నిస్సహాయంగా వదిలేశాయి. చేయని అప్పు, తప్పుకు శిక్షను అనుభవించాల్సి వస్తోంది. బ్యాంకు మోసం కేసులో ట్రావెల్ బ్యాన్ విధించటంతో స్వగ్రామం రాలేక.. అక్కడే జైల్లో మగ్గిపోతున్నాడు.

కడ మల్లేష్ ది నిరుపేద కుటుంబం. ఉపాధి కోసం అతడు దుబాయ్ వెళ్లాడు. దుబాయ్‌లోనే ఒక కంపెనీలో క్లీనింగ్ విభాగంలో చేరాడు మల్లేష్. కొత్త దేశం, కొత్త వాతావరణం, తెలియని భాష. యజమాని చెప్పిన ప్రతిచోటా, తన మంచికే అనుకొని కళ్ళు మూసుకొని సంతకాలు పెట్టాడు. ఆ సంతకాలే అతడిని ఊహించని ఉచ్చులోకి నెట్టేశాయి. అతని ప్రమేయం లేకుండానే మల్లేష్ పేరు మీద ఎవరో బ్యాంకు లోన్ తీసుకున్నారు. మూడేళ్ల కాంట్రాక్ట్ పూర్తి కావటంతో.. నెల రోజుల సెలవుపై స్వగ్రామా నికి వెళ్లాలని.., కుటుంబ సభ్యులను కలుసు కోవాలని కలలు కన్నాడు. ఫిబ్రవరి 10, 2025న ఇండియాకు టికెట్ బుక్ చేసుకు న్నాడు. లగేజీ సర్దుకొని చాలా రోజుల తర్వాత తన వారిని కలుసుకోబోతున్నాననే ఆత్రుతతో ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. బోర్డింగ్ పాస్ పూర్తయిన తర్వాత పాస్‌పోర్ట్ స్కాన్ చేయగా.. గుండెను మెలిపెట్టే ఆ వార్తను అక్కడి అధికారులు చెప్పారు. 'మీ పేరున బ్యాంకు లోన్ పెండింగ్ కేసు ఉంది.. మీరు ఇండియా వెళ్లడానికి వీలు లేదు.' అని అక్కడి అధికా రులు పాస్‌పోర్ట్, ఫోన్ లాక్కున్నారు.

తాను ఏ తప్పూ చేయలేదని, ఎవరి వద్ద అప్పు తీసుకోలే దని చెప్పినా వినకుండా రెండు రోజుల పాటు జైలులో పెట్టారు. ఆ తర్వాత అతడిని కోర్టులో ప్రవేశపెట్టగా.. కోర్టు 9900 ధరమ్స్ (సుమారు రూ.2.25 లక్షలు) లోన్ చెల్లించా లని ఆదేశించింది. అదనంగా నెల రోజుల జైలు శిక్ష కూడా విధించింది. తాను ఒక్క రూపాయి కూడా లోన్ తీసుకోలేదని వేడుకు న్నా ఫలితం లేకుండా పోయింది. కోర్టు విధించిన ఫైన్ చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవటంతో.. గత ఐదు నెలలుగా మల్లేష్ జైలు గోడల మధ్య మగ్గిపోతున్నాడు. కంపెనీ యాజమాన్యం కూడా అతనికి అండగా నిలబడలేదు. అటు స్వదేశానికి రాలేక, ఇటు జైలు గోడల మధ్య బతకలేక నరకయాతన అనుభవిస్తున్నాడు. తల్లిదండ్రులు, భార్య గుండెలవిసేలా రోధిస్తు న్నారు. 'మా మల్లేష్‌ని ఇండియాకు రప్పించండి... లేకపోతే మాకు ఆత్మహత్యే మాకు శరణ్యం' అంటూ ప్రభుత్వా న్ని వేడుకుంటున్నారు. దుబాయి కోర్టులో కేసు వాదించేందుకు న్యాయ సహాయం అందించాలని కోరుతూ.. మల్లేష్ భార్య సరిత, తల్లి భూమక్క మంగళవారం హైదరాబాద్‌లోని 'ప్రవాసీ ప్రజావాణి' లో వినతిపత్రం అందించారు.

# బస్సుకు నిప్పు పెట్టేశారు.. భయాందోళనలో గ్రామస్థులు..



నల్గొండ: జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్లలో అర్ధరాత్రి ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. గుర్తుతెలియని వ్యక్తులు బస్సుకు నిప్పు పెట్టడంతో కలకలం రేగింది. తాగుబోతులు లేదా గంజాయి బ్యాచ్ పని అయి ఉంటుందని స్థానికులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఈ దారుణానికి కారణమెవరు? వారి వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి? ఈ చర్య కారణంగా గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కలకలం సృష్టించింది. గుర్తుతెలియని దుండగులు TS05Z0047 నంబర్ గల మిర్యాలగూడ డిపోకు చెందిన ఈ బస్సుకు నిప్పుపెట్టారు. సాధారణంగా తడకమళ్ల ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో రాత్రిపూట నిలిపి ఉంచే ఈ బస్సుకు వెనుక భాగంలో మంటలు అంటుకున్నాయి. ఈ చర్యకు తాగుబోతులు లేదా గంజాయి బ్యాచ్ కారణమై ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు.

జులై 22 అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటనపై సమాచారం అందుకున్న వెంటనే.. మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అదే సమయంలో ఆర్టీసీ అధికారులు కూడా గ్రామానికి వచ్చి బస్సును క్షుణ్ణంగా పరిశీలించారు. దుండగుల ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి.. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేపట్టారు. బస్సును తగులబెట్టడానికి గల కారణాలు, ఈ చర్య వెనుక ఉన్న వ్యక్తులు లేదా ముఠాల గురించి ఆరా తీస్తున్నారు. సంఘటనా స్థలం సమీపంలోని సీసీ కెమెరా దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇటువంటి ఘటనలు పబ్లిక్ ప్రాపర్టీకి నష్టం కలిగించడమే కాకుండా, ప్రజల భద్రతపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతాయి. అల్లర్లు, ఆస్తి విధ్వంసానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**బస్సు దగ్ధం వెనుక కారణాలు..**

బస్సులు తగులబెట్టడం వంటి చర్యలు సాధారణంగా సామాజిక అశాంతి, నిరసనలు లేదా అసాంఘిక శక్తుల కార్యకలాపాలను సూచిస్తాయి. ఈ ఘటన వెనుక సామాజిక వ్యతిరేక శక్తుల ప్రమేయం ఉందా, లేక ఇది ఏదైనా వ్యక్తిగత కక్ష సాధింపు చర్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రవాణా వ్యవస్థపై ఇలాంటి దాడులు ప్రజల రోజువారీ ప్రయాణానికి ఆటంకం కలిగించడమే కాకుండా.. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూరుస్తాయి. గతంలో కూడా పలు సందర్భాలలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. బస్సులు ప్రభుత్వ రవాణా వ్యవస్థలో కీలక భాగం. ప్రజలందరికీ అందుబాటులో ఉండే ప్రజా రవాణాను లక్ష్యంగా చేసుకోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడటానికి, పోలీసులు రాత్రిపూట నిలిపి ఉంచే బస్సులు.. ఇతర ప్రభుత్వ ఆస్తుల భద్రతను పటిష్ఠం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో నిఘా పెంచడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పర్యవేక్షించడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# నా రక్తం మరుగుతోంది..



మైనంపల్లి రోహిత్, హన్మంతరావుల తీరుపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజ్‌గిరిలో వారు పోలీసులను అవమానించిన విధానం ఆయనను కలచివేసింది. రోడ్డుకు అడ్డంగా కార్లు పెట్టి హడావుడి చేయడం, పోలీసులకు సెల్యూట్ చేయడం చూసి రక్తం మరిగిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు గూండాల్లా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. తాను 26 ఏళ్లు పోలీస్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించానని, ఆ సమయంలో ఇలా చేసే వారిని గల్లా పట్టి జైల్లో వేసేవారమన్నారు.

మైనంపల్లి రోహిత్ , హన్మంతరావు పోలీసులపై ప్రవర్తించిన తీరు, వారిని అవమానించిన విధానాన్ని చూసి రక్తం మరుగుతోందని మాజీ ఐపీఎస్, బీఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఇటీవల మల్కాజ్‌గిరి రాజకీయం వేడెక్కింది. బీఆర్ఎస్ నేతలు చేసిన సవాళ్లను స్వీకరిస్తూ మైనంపల్లి రోహిత్, హన్మంతరావుతో పాటు సుమారు 400 మంది అనుచరులు మల్కాజ్‌గిరి చౌరస్తాలో హడావుడి చేసిన సంగతి తెలిసిందే. మల్కాజ్‌గిరి ఉద్రిక్తతలపై మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తాజాగా స్పందించాడు. మల్కాజ్‌గిరి చౌరస్తాలో మైనంపల్లి రోహిత్ ప్రవర్తించిన తీరు రాజకీయాలకు అతీతంగా తప్పుబడుతున్నానని చెప్పారు. రోడ్డుకు అడ్డంగా కార్లు పెట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడమే కాకుండా.. పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వాళ్లు ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహిత్, హన్మంతరావు ఇద్దర్నీ గల్లా పట్టుకుని జైల్లో వేయాల్సింది పోయి, పోలీసుల ఇజ్జత్ తీసేలా వారికి సెల్యూట్ కొడుతుంటే రక్తం మరిగిపోతుందన్నారు.

ఏసీబీ ఆఫీస్ నుంచి తెలంగాణ భవన్ వరకు కేటీఆర్ నడుచుకుంటూ వెళ్తేనే కేసు నమోదు చేసిన పోలీసులు.. మరి రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెట్టి రెచ్చిపోయిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ ప్రశ్నించారు. తాను పోలీసు అధికారిగా 26 సంవత్సరాలు పని చేశానని, అప్పట్లో రాజకీయ నాయకులు గూండాల్లా ప్రవర్తిస్తే గల్లా పట్టి జైల్లో వేసే పోలీసులను చూశానని చెప్పారు. కానీ ఇప్పుడు సార్ సార్ అంటూ సెల్యూట్ కొడుతున్నారని, పోలీసులను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని అల్వాల్‌లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య గొడవ మొదలైంది. ఈ ఘటనలో ఇరు పార్టీ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దాంతో బీఆర్ఎస్ నేతలు దమ్ముంటే మల్కాజ్‌గిరికి రండి అంటూ సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను స్వీకరిస్తూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తమ అనుచరులతో మల్కాజ్‌గిరి చౌరస్తాకు చేరుకున్నారు. ఈ సంఘటనతో మల్కాజ్‌గిరి చౌరస్తా, ఆనంద్‌బాగ్ పార్టీ ఆఫీసుల వద్ద కొంత ఉద్రిక్తత వాతావరణం కూడా నెలకొంది.

# 50కుపైగా రైళ్లు రద్దయ్యాయి...



విజయవాడ: మీదుగా వెళ్లే రైలు ప్రయాణికులకు అలర్ట్! విజయవాడ-గూడూరు సెక్షన్‌లో రైల్వే లైన్ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. కొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు తెలిపారు. రద్దయిన రైళ్లలో విజయవాడ-ఒంగోలు, విజయవాడ-బిట్రగుంట రైళ్లతో పాటు తిరుపతి-విశాఖపట్నం, గూడూరు-సికింద్రాబాద్ రైళ్లు కూడా ఉన్నాయి. వీటిలో ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉన్నాయి. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి ప్రయాణ ప్రణాళికలను మార్చుకోవాలని అధికారులు సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక.. విజయవాడ మీదుగా నడిచే పలు రైళ్లు రద్దు, మరికొన్ని దారి మళ్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విజయవాడ, గూడూరు సెక్షన్‌లో మూడో నూతన రైల్వే లైను నిర్మాణ పనుల్లో నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రద్దైన, దారి మళ్లించిన రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి.. పూర్తిగా రద్దయిన రైళ్ల విషయానికి వస్తే.. విజయవాడ-ఒంగోలు (67273/67274) రైలు.. ఈ నెల 23 నుంచి 29 వరకు, ఆగస్టు 6 నుంచి 19 వరకు రద్దు చేశారు. విజయవాడ-బిట్రగుంట (67259/67260) రైలు ఈ నెల 23 నుంచి 29 వరకు, ఆగస్టు 6 నుంచి 19 వరకు రద్దైంది.

**వచ్చే నెల 11 నుంచి 20 వరకు రద్దైన రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి.**

తిరుపతి-విశాఖపట్నం (22707/22708) రైళ్లు ఆగస్టు 13 నుంచి 18వరకు రద్దు చేశారు

తిరుపతి-నర్సాపూర్ (07131/07132) రైళ్లు ఆగస్టు 17, 18 తేదీల్లో రద్దు చేశారు.

రేణిగుంట-కాకినాడ టౌన్ (17249/17250) రైళ్లు ఆగస్టు 12 నుంచి 19 వరకు రద్దు

నర్సాపూర్-ధర్మవరం (17247/17248) రైళ్లు ఆగస్టు11 నుంచి 19వరకు రద్దు

విజయవాడ-గూడూరు (12743/12744) రైళ్లు ఆగస్టు 11 నుంచి 20 వరకు రద్దు

తిరుపతి-లింగంపల్లి (12733/12744) రైళ్లు ఆగస్టు 17, 18, 19 తేదీల్లో రద్దు

గూడూరు-సికింద్రాబాద్ (12709/12710) రైళ్లు ఆగస్టు 14, 17, 18 తేదీల్లో రద్దు చేశారు

తిరుపతి-ఆదిలాబాద్ (17405/17406) రైలు ఆగస్టు 13 నుంచి 20 వరకు రద్దైంది

%ం%విజయవాడ-గూడూరు (67225/67226) రైళ్లను ఈ నెల 28, 29 తేదీల్లో.. అలాగే ఆగస్టు 6 నుంచి 24 వరకు రద్దు చేశారు.

దారి మళ్లించిన రైళ్లు వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ రైళ్లను వయా కృష్ణాకెనాల్, న్యూగుంటూరు, తెనాలి మీదుగా దారి మళ్లించారు. రేణిగుంట-నిజాముద్దీన్ (00761) రైలును ఈ నెల 25, 26, 28 తేదీల్లో రద్దు చేశారు. ఈ నెల 23న అయోధ్య - రామేశ్వరం (22614) రైలును రద్దు చేశారు. ఈ నెల 24న ఖరగ్‌పూర్-విల్లుపురం (22603) రైలు.. సంత్రాగచి-మంగళూరు (22851) రైలును రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నెల 25న జాసిధి-బెంగళూరు (22306), పురూలియా-తిరునల్వేలి (22605), హజ్రత్ నిజాముద్దీన్-త్రివేంద్రం (12644), న్యూజల్పాయిగురి- చెన్నై (22612) రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 26న హౌరా-తిరుపతి (20889), పూరి-తిరుపతి (22859) రైళ్లు రద్దయ్యాయి.

అగర్తలా-బెంగళూరు (12504) రైలు 26, 29 తేదీల్లో రద్దు చేశారు. ఈ నెల 27న గయ-చెన్నై (12389), సంత్రాగచి-తిరుపతి (22855), గోరఖ్‌పూర్-కొచ్చివెల్లి (12511), మదురై-చండీఘర్ (20493) రైళ్లు రద్దయ్యాయి. ఈ నెల 28న తిరుపతి-భువనేశ్వర్ (22872) రైలు.. ఈ నెల 27, 28 తేదీల్లో ధన్‌బాద్-అలప్పుజ (13351), కన్యాకుమారి-దిబ్రూగర్ (22503) రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 28, 29 తేదీల్లో చెన్నై-అహ్మదాబాద్ (12656) రైలు రద్దయ్యింది. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి జర్నీ ప్లాన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

## నలుగురు పేద విద్యార్థులు విదేశాల్లో చదివేందుకు సాయం



ఏపీ: ప్రభుత్వం సాయంతో ఐర్లాండ్‌లో చదువుకున్న సాత్విక్ మురారి అనే యువకుడు, తనలాగే పేద విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి సాయం చేయడానికి ముందుకొచ్చాడు. గతంలో తనకు అందిన సాయానికి కృతజ్ఞతగా నలుగురు విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇవ్వడానికి సిద్ధమయ్యాడు. అతడి గొప్ప మనసును చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. సాత్విక్ మురారి చేసిన పని ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.

ఏపీ ప్రభుత్వ సాయంతో విదేశాల్లో చదువుకున్న ఆ యువకుడు గొప్ప మనసు చాటుకున్నాడు. మరో నలుగురు పేద విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు సాయం అందించాడు.. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే.. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు విదేశాల్లో చదువుకున్నారు. అలా చదువుకున్న వారిలో సాత్విక్ మురారి ఒకరు. సాత్విక్ మురారి 2016లో ఐర్లాండ్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎం.ఎస్ పూర్తి చేశారు.. అక్కడే కొంత కాలం ఉద్యోగం చేశారు.. ఇది విదేశీ విద్య పథకం ద్వారా సాధ్యమైంది. సాత్విక్ మెల్లిగా ఐర్లాండ్‌లో ఇప్పుడు యువ వ్యాపారవేత్తగా ఎదిగారు.. అక్కడే స్థిరపడ్డారు.

అయితే సాత్విక్ మురారి గతంలో ప్రభుత్వం చేసిన సాయాన్ని మర్చిపోలేదు.. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తాను పొందిన సహాయం ఇప్పుడు పేద విద్యార్థులకు అందించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. నలుగురు పేద విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్‌షిప్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సాత్విక్ మురారిని అభినందించారు. 'సమాజానికి కొంత తిరిగివ్వాలనే ఆలోచన రావడం ప్రశంసనీయం' అన్నారు. సాత్విక్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.. ఆయన ఆలోచన మిగిలినవారికి స్ఫూర్తి కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. సాత్విక్ పేద విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు రావడం చాలా గొప్ప విషయం అంటూ అందరూ ప్రశంసలు కురిపించారు. ఏపీ ప్రభుత్వం విదేశాల్లో చదువుకోవాలనుకనే విద్యార్థుల కోసం విదేశీ విద్య పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, కాపు వర్గాల విద్యార్థులు విదేశాల్లో చదువుకోవచ్చు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు ఇస్తారు. బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూ.20 లక్షలు ఇస్తారు. ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ.15 లక్షలు ఇవ్వాలని అనుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అదనంగా రూ.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం ఇస్తారు. ఈ పథకం పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ కోర్సులకు వర్తిస్తుంది.

## అమ్మాయికి లెక్చరర్ డబ్బు సాయం.. ఆమె ప్రియుడితో కలిసి స్కెచ్..

అనంతపురం: ఒక కాలేజీ లెక్చరర్ తన విద్యార్థినికి ఆర్థికంగా సహాయం చేసి చిక్కుల్లో పడ్డారు. ఫీజు కట్టడానికి డబ్బులు ఇచ్చినందుకు ఆ విద్యార్థిని, ఆమె ప్రియుడు కలిసి లెక్చరర్‌ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజారు. వేధింపులు ఎక్కువ కావడంతో విసిగిపోయిన లెక్చరర్ ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్నేహితులు అతనికి అండగా నిలబడి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులను పట్టుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

ఆ కాలేజీ లెక్చరర్ విద్యార్థినికి కష్టంలో ఉంటే సాయం చేశారు.. కాలేజీ ఫీజు డబ్బులు కట్టారు. అయితే ఆమె ఆ లెక్చరర్ పాలిట విలన్‌గా మారింది.. తన ప్రియుడితో కలిసి ఆయన్ను టార్చర్ పెట్టింది. ఆమె బాధ భరించలేక సదరు లెక్చరర్ ప్రాణాలు తీసుకునేవరకు పరిస్థితి వెళ్లింది. చివరికి లెక్చరర్ సమస్య గురించి తెలిసి స్నేహితులు ఆయనకు అండగా నిలిచారు. అందరూ కలిసి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

అనంతపురంలో లెక్చరర్‌గా పనిచేస్తున్న వ్యక్తి కాలేజీలో చదివే విద్యార్థినికి సాయం చేశారు. ఫీజు కట్టేందుకు డబ్బులు లేకపోతే పలు సందర్భాల్లో ఆర్థిక సాయం అందించారు. బాగా చదువుకోవాలంటూ ప్రోత్సహించేవారు.. ఇటీవల కూడా ఆమెకు రూ.25 వేలు ఫీజు కట్టేందుకు ఇచ్చారు. లెక్చరర్ సాయం చేస్తున్నట్లు ఆమె ప్రియుడికి తెలిసింది.. అప్పుడు వారిద్దరు కలిసి ప్లాన్ చేశారు.. లెక్చరర్ నుంచి మరింత డబ్బు గుంజాలని స్కెచ్ వేశారు. ఈసారి ఫీజు కోసం డబ్బులు లేవని కాకుండా.. ఆయన్ను బెదిరించాలనుకున్నారు. వెంటనే లెక్చరర్‌కు ఫోన్ చేసిన విద్యార్థిని ప్రియుడు.. 'మీరు పలానా విద్యార్థిని (ప్రియురాలు) పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారట.. వేధిస్తున్నారట' అంటూ బ్లాక్ మెయిల్ చేశాడు.

తాను అలాంటివాడిని కాదని.. ఎవరిని వేధించలేదని లెక్చరర్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ విద్యార్థినిని కూడా కాన్ఫరెన్స్‌లోకి తీసుకుని.. ఆమెతో కూడా ఆరోపణలు చేయించాడు. ఆ కాల్ కూడా రికార్డు చేశామని.. వెంటనే మీడియాకు విడుదల చేస్తామని బెదిరించాడు. వీరి దెబ్బకు లెక్చరర్ భయపడిపోగా.. ఇదే అదనుగా ఈ విషయాన్ని బయటపెట్టకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని బెదరించారు. ఇలా విడతలవారీగా లెక్చర్ దగ్గర నుంచి సుమారు రూ.1.50 లక్ష తీసుకున్నారు.. ఇటీవల మళ్లీ ఫోన్ చేసి రూ.1.50 లక్షలు ఇవ్వాలని బెదిరించారు. తన దగ్గర డబ్బులు లేవని చెప్పినా వినలేదు.. దీంతో ఆయన ఒత్తిడిని భరించలేక పోయాడు.. ఏం చేయాలో కూడా తెలియలేదు.. ఆయన ఇటీవల ఆత్మహత్యాయత్నం చేశాడు.

లెక్చరర్ ఆత్మహత్యాయత్నం చేసిన విషయం స్నేహితులకు తెలిసింది.. వారు వెంటనే అతడికి ధైర్యం చెప్పారు. అందరూ కలిసి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే రంగంలోకి దిగి నిఘా పెట్టి ఆ విద్యార్థినితో పాటుగా ఆమె ప్రియుడ్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.. ఈ ఎపిసోడ్‌కు ముగింపు పలికారు. పాపం అని విద్యార్థినికి సాయం చేసిన ఆ లెక్చరర్.. ఆమె మోసానికి బలయ్యారు. ప్రాణాలు తీసుకునే వరకు వెళ్లడం కలకలం రేపింది.. స్నేహితుల సాయంతో వారి ఆట కట్టించారు. మొత్తానికి అనంతపురంలో జరిగిన ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# ఆ ఎస్సై గంజాయి అమ్మిస్తున్నారు..

**తిరువూరులో ఇద్దరు టీడీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. అయితే చిల్లపల్లి రామకృష్ణ అనే వ్యక్తిపై సాయి సుమిత్, వెంకట్‌తో పాటు మరికొందరు దాడికి తెగబడ్డారు. ఇంతలో రామకృష్ణ తనను కాపాడుకునేందుకు సాయి సుమిత్‌పై సీసాతో దాడి చేశాడు. ఆ వెంటనే సాయి సుమిత్ తనపై రామకృష్ణ దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రామకృష్ణపై 307 కేసు నమోదు చేశారు. ఆ తర్వాత రామకృష్ణ ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో.. పోలీసులు అతడి ఇంటికి వెళ్లి ఆయన తల్లి, సోదరిని స్టేషన్‌కు తీసుకువచ్చారు.. ఇద్దరిని రాత్రి 10 గంటలు దాటినా స్టేషన్‌లోనే ఉంచారు. ఈ విషయం తెలియడంతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. రామకృష్ణపై కేసు నమోదు చేసిన పోలీసులు.. అతడిపై దాడి చేసేందుకు వచ్చిన సాయి సుమిత్‌పై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. రామకృష్ణపై దాడికి యత్నించిన వారిని విడిచిపెట్టి ఆత్మరక్షణ కోసం దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు పెట్టడం దారుణం అన్నారు.**

ఎన్టీఆర్: జిల్లా తిరువూరులో టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేశారు. ఎస్ఐ సత్యనారాయణ గంజాయి అమ్మేవారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, దీనికి ఆధారాలు చూపిస్తానన్నారు. టీడీపీ కార్యకర్తపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా బాధితులనే నిర్బంధించారని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలిపారు. ఎస్సై గ్యాంగ్ ఏర్పాటు చేసి గంజాయి అమ్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలోనూ బెల్ట్ షాపుల విషయంలో ఎక్సైజ్ పోలీసులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు



టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరువూరులో ఎస్ఐ సత్యనారాయణ గంజాయి అమ్మేవారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు.. దీనికి సంబంధించి పూర్తి ఆధారాలు చూపిస్తానన్నారు. టీడీపీ కార్యకర్తపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, బాధితులనే పోలీసులు నిర్బంధించారని మండిపడ్డారు.. ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే నిరసన తెలిపారు. ఎస్ఐ సత్యనారాయణపై తీవ్ర ఆరోపణలు చేశారు కొలికపూడి శ్రీనివాసరావు. ఒక వ్యక్తిని గంజాయి అమ్ముతున్నాడని స్టేషన్‌కు పిలిపించి, మరొకరి ద్వారా డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపించారు. బాధితుడు బంగారం తాకట్టు పెట్టి రూ.1.5 లక్షలు ఎస్ఐకి ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. తిరువూరులో ఎస్సై సత్యనారాయణ ఒక గ్యాంగ్ పెట్టుకొని గంజాయి అమ్మిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తిరువూరులో ఇద్దరు టీడీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. అయితే చిల్లపల్లి రామకృష్ణ అనే వ్యక్తిపై సాయి సుమిత్, వెంకట్‌తో పాటు మరికొందరు దాడికి తెగబడ్డారు. ఇంతలో రామకృష్ణ తనను కాపాడుకునేందుకు సాయి సుమిత్‌పై సీసాతో దాడి చేశాడు. ఆ వెంటనే సాయి సుమిత్ తనపై రామకృష్ణ దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రామకృష్ణపై 307 కేసు నమోదు చేశారు. ఆ తర్వాత రామకృష్ణ ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో.. పోలీసులు అతడి ఇంటికి వెళ్లి ఆయన తల్లి, సోదరిని స్టేషన్‌కు తీసుకువచ్చారు.. ఇద్దరిని రాత్రి 10 గంటలు దాటినా స్టేషన్‌లోనే ఉంచారు.

ఈ విషయం తెలియడంతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. రామకృష్ణపై కేసు నమోదు చేసిన పోలీసులు.. అతడిపై దాడి చేసేందుకు వచ్చిన సాయి సుమిత్‌పై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. రామకృష్ణపై దాడికి యత్నించిన వారిని విడిచిపెట్టి ఆత్మరక్షణ కోసం దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు పెట్టడం దారుణం అన్నారు.

వెంటనే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. సాయిసుమిత్ కొందరు ఉన్నారని.. ఎస్ఐ సత్యనారాయణపై ఒత్తిడి తెచ్చి అన్యాయంగా కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామకృష్ణపై దాడి చేసిన వారిని స్టేషన్‌కు పిలిపించాలని డిమాండ్ చేశారు.. లేని పక్షంలో తాను పోలీస్ స్టేషన్ నుంచి కదిలేది లేదన్నారు. రామకృష్ణపై గత నెల రోజుల క్రితం ఇదే గంజాయి బ్యాచ్ దాడి చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ పోలీసుల్ని ప్రశ్నించారు. ఏకంగా ఎస్సైపై గంజాయి అంశంలో తిరువూరు ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. అంతేకాదు కొలికపూడి శ్రీనివాసరావు గతంలో బెల్ట్ షాపుల విషయంలో కూడా ఎక్సైజ్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. తాజాగా గంజాయి వివాదం తెరపైకి వచ్చింది.

# కొలతలు చూసుకుని మరీ షాపు లూటీ..

చిత్తూరు: జిల్లాలోని నాగలాపురంలో ఓ టెక్స్‌టైల్స్ షాపులో విచిత్రమైన దొంగతనం జరిగింది. ముస్తఫా టెక్స్‌టైల్స్‌లో చొరబడిన ఇద్దరు యువకులు రూ.35 వేల విలువైన దుస్తులు, రూ.75 వేల నగదును ఎత్తుకెళ్లారు. అయితే, దొంగలు షాపింగ్ వచ్చినట్లుగా తమకు నచ్చిన సైజు, రంగు, క్వాలిటీ చూసుకుని మరీ దుస్తులను ఎంచుకోవడం విశేషం. అంతేకాదు, వెళ్ళే తొందరలో వదిలేసిన సంచీలను తిరిగి వచ్చి తీసుకువెళ్లారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.

అసలు ఎవడండీ వీడు.. దొంగలంటే ఎలా ఉండాలి? ప్లాన్ చేశామా.. కన్నమేశామా.. సందు చూసి దూరామా.. పనికానిచ్చామా అన్నట్లు ఉండాలే కానీ.. అదేదే కాఫీ యాడ్‌లో చెప్పినట్టు రంగు, రుచీ, చిక్కదనం ఉండాలంటే ఎలా? కన్నమేసినప్పుడు చేతికి అందింది పట్టుకెళ్లాలే కానీ.. ఇలా కూడా దొంగలు ఉంటారా అనేలా చిత్తూరు జిల్లాలో దొంగతనం జరిగింది. ఈ చోరీ విషయం గుర్తించిన షాప్ యజమాని తొలుత షాక్ అయితే.. యజమాని చెప్పిన తీరు చూసి పోలీసులు కూడా అవాక్కయ్యారు. ఎందుకంటే దొంగతనంలో ఓ ట్రెండింగ్ సృష్టించేలా, సాటి దొంగలు కూడా కుల్లుకునేలా, ఒక వేళ దొంగలకు, వారు చేసే చోరీ కళానైపుణ్యానికి అవార్డులు గట్రా ఏమైనా ఉంటే.. అర్జెంట్‌గా



అమెజాన్‌లో ఆర్డర్ చేసి పంపేలా వీరి చేతివాటం, హస్తకళా నైపుణ్యం ఉంది మరి..

ఇక అసలు విషయానికి వస్తే.. చిత్తూరు జిల్లాలోని నాగలాపురంలో ఓ టెక్స్‌టైల్స్ షాపులో చోరీ జరిగింది. ముస్తఫా టెక్స్‌టైల్స్‌లో దొంగతనం జరిగిందని షాపు యజమాని చెప్తున్నారు. యజమాని చెప్తున్న వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఇద్దరు యువకులు ముస్తఫా టెక్స్‌టైల్స్ ఉన్న అంతస్తుపైకి ఎక్కారు. అక్కడి నుంచి షాపులోకి దూరిన దొంగలు.. రూ.35 వేల విలువచేసే దుస్తులు, అలాగే గల్లాపెట్టెలో ఉంచిన రూ.75 వేల నగదు ఎత్తుకెళ్లారు. ఉదయాన్నే ఈ విషయాన్ని గుర్తించిన యజమాని ముస్తఫా పోలీసులకు సమాచారం అందించారు. మరోవైపు ఈ ఘటనకు ముందు సమీపంలోని ఓ నగల దుకాణం షట్టర్ తాళాలను పగలగొట్టడానికి యువకులు విఫలయత్నం చేశారు. సీసీటీవీ ఫుటేజీల పరిశీలన ఈ విషయం వెల్లడైంది.

అయితే ముస్తఫా టెక్స్‌టైల్స్‌లో చోరీ చేసిన సమయంలో ఇద్దరు యువకులు.. దొంగతనానికి వచ్చామా లేదా షాపింగ్ కోసం వచ్చామా అనే రీతిలో వ్యవహరించారు. షాపులోకి దూరిన వెంటనే.. తమ కొలతలకు సరిపోయే దుస్తులను ఎంచుకున్నారు. అప్పుడు కూడా ఏవిపడితే అవీ కాదండోయ్ చక్కగా సైజూ, కలర్, క్వాలిటీ ఇలా అన్ని రకాలుగా తమకు నప్పుతాయని అనుకున్నాకే మూటగట్టేశారు. మొత్తం 35 వేలు విలువచేసే దుస్తులు చోరీ జరిగినట్లు షాపు యజమాని వాపోతున్నారు. ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఏంటంటే.. దొంగతనం పూర్తయ్యాక, షాపు నుంచి వెళ్లిపోయే కంగారులో మనోళ్లు కొన్ని దుస్తుల సంచీలు మర్చిపోయారు. అయితే వెనక్కి వచ్చి మరీ వాటిని ఎత్తుకెళ్లడం మరో ట్విస్ట్. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే కొలతలు చూసుకుని మరీ బట్టల షాపులో దుస్తులు చోరీ చేయడం మాత్రం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## భర్త శవాన్ని డోర్ డెలివరీ చేసిన భార్య..

నంద్యాల: నంద్యాలకు చెందిన మేకల శేషాచలం అనుమానాస్పద మృతి కలకలం రేపింది. భార్య రమణ పిలవడంతో అత్తింటికి వెళ్లిన శేషాచలం శవమై కనిపించాడు. భార్య, బావమరిది కారులో శవాన్ని తీసుకొచ్చి అప్పగించడంతో అనుమానాలు మొదలయ్యాయి. కూతురు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్యే భర్తను చంపి డోర్ డెలివరీ చేసిందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై రమణ ఎలా స్పందిస్తారన్నది చూడాలి. ఏపీలో భర్తను భార్య చంపి డోర్ డెలివరీ చేశారంటూ ఓ ఘటన సంచలనంగా మారింది. నంద్యాలకు చెందిన మేకల శేషాచలం అనుమానాస్పదంగా మృతి చెందడంతో కలకలం రేపింది. భార్య పిలవడంతో భర్త అత్తింటికి వెళ్లగా.. అతడి శవాన్ని భార్య, బావమరిది కారులో తీసుకొచ్చి అప్పగించడంతో అనుమానాలు మొదలయ్యాయి. నంద్యాలకు చెందిన మేకల శేషాచలం పెయింటర్‌గా పనిచేసేవాడు. అతనికి రమణతో వివాహం జరిగింది.. ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి.. దీంతో రమణ అప్పుడప్పుడు పుట్టింటికి వెళ్లి మళ్లీ వచ్చేది. రెండు నెలల క్రితం కూడా దంపతుల మధ్య గొడవ జరగడంతో ఆమె పిడుగురాళ్ల వెళ్లిపోయింది.

సోమవారం రమణ తన భర్త శేషాచలానికి ఫోన్ చేసింది. తన తల్లికి ఆరోగ్యం బాగాలేదని రమ్మని పిలిచింది. శేషాచలం నంద్యాల నుంచి బయల్దేరి పిడుగురాళ్లకు వెళ్ళాడు. సోమవారం రాత్రి రాత్రి నంద్యాలలో ఉండే శేషాచలం చిన్న కూతురు చందన తండ్రికి ఫోన్ చేసింది. "మీ అమ్మను నంద్యాల రమ్మంటే రానంటోంది.. మంగళవారం ఉదయాన్నే తీసుకొని వస్తానని" అని కూతురికి చెప్పాడు. ఇంతలో ఏం జరిగిందో ఏమో.. మంగళవారం ఉదయం శేషాచలం చనిపోయాడంటూ.. భార్య రమణ, ఆమె సోదరుడు రామయ్య కారులో మృతదేహాన్ని నంద్యాలకు తీసుకొని వచ్చి అప్పగించారు. అయితే శేషాచలం మృతిపై అనుమానం ఉందని చిన్న కూతురు చందన నంద్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన తండ్రిని తల్లి రమణ కలిసి ఆమె సోదరులు కొట్టి చంపారని చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయితే శేషాచలాన్ని భార్య చంపిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిడుగురాళ్లలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగి.. ఆ గొడవలో శేషచలాన్ని చంపేశారా అనే సందేహాలు మొదలయ్యాయి. భార్యే భర్తను చంపి శవాన్ని కారులో తీసుకొచ్చి డోర్ డెలివరీ చేసిందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా.. శేషాచలం మరణంపై రమణ ఎలా స్పందిస్తారన్నది చూడాలి.

# కునుకేసిన డ్రైవర్.. తెల్లారి చూస్తే !

నెల్లూరు: జిల్లాలో ఓ డ్రైవర్ రాత్రి బస్టాండ్‌లో నిద్రపోగా, గుర్తుతెలియని వ్యక్తి ఆర్టీసీ బస్సును చోరీ చేశాడు. పోలీసులు టోల్ గేట్ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో దొంగ చిక్కిపోయాడు. మరోవైపు, నకిలీ బంగారాన్ని తక్కువ ధరకు అమ్ముతున్న నెల్లూరు జిల్లా వాసులను నిర్మల్ పోలీసులు అరెస్టు చేశారు, బాధితులు మోసపోయినట్లు గుర్తించి ఫిర్యాదు చేయడంతో నిందితులు పట్టుబడ్డారు. పగలంతా బస్సు నడిపి, నడిపి ఆ బస్సు డ్రైవర్ అలిసిపోయారు. ఎప్పుడు డ్యూటీ ముగుస్తుందిరా దేవుడా అంటూ ఎదురుచూస్తూ ఉండగానే.. పని వేళలు పూర్తి అయ్యాయి. నేరుగా బస్టాండ్‌లో బస్సు నిలిపి.. రెస్ట్‌రూమ్‌లో కునుకేశారు. పొద్దస్తమానం పనిచేయడంతో సులువుగానే నిద్రపట్టేసింది. కానీ తెల్లారగానే అసలు సినిమా కనిపించింది. దీంతో లబోదిబోమంటూ అధికారులను ఆశ్రయించారు. ఈ ఘటన నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన ఈ ఘటన.. బస్సు డ్రైవర్‌ను భయాందోళనకు గురిచేస్తే.. చూసినవారికి, విన్నవారికి మాత్రం ఔరా అంటూ నవ్వు తెప్పిస్తోంది.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు జిల్లాలో ఓ ప్రబుద్ధుడు ఏకంగా ఆర్టీసీ బస్సుకే టెండర్ పెట్టాడు. ఆర్టీసీ బస్సునే చోరీ చేసి ఎత్తుకెళ్లాడు. అయితే సీన్ రివర్స్.. పోలీసుకు చిక్కిపోయాడు. ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విధుల్లో భాగంగా మంగళవారం రాత్రికి నెల్లూరు చేరుకుంది. నెల్లూరులోని ఆత్మకూరు బస్టాపులో బస్సును పార్క్ చేసిన డ్రైవర్ జిలాని రెస్ట్ రూమ్‌లో నిద్రపోయారు. అయితే బుధవారం తెల్లవారు జామున వచ్చి చూసి వారు షాక్ తిన్నారు. బస్టాపులో బస్సు కనిపించలేదు. దీంతో కంగారుపడపోయి వెంటనే ఆర్టీసీ అధికారులకు సమాచారం అందించారు డ్రైవర్. దీంతో ఆర్టీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. పోలీసులకు సమాచారం అందించగా.. వారు టోల్ గేట్ సిబ్బందిని అలర్ట్ చేశారు. చివరకు వారి ప్రయత్నం ఫలించింది. బుచ్చిరెడ్డిపాలెం టోల్‌గేట్ వద్ద బస్సు వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. దీంతో నెల్లూరు పాలెం సర్కిల్ వద్దకు చేరుకున్న పోలీసులు బస్సును అడ్డుకు న్నారు. బస్సును చోరీచేసిన దొంగను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు విడవలూరు మండలం కంచర్లకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అయితే ఎందుకు బస్సును చోరీ చేశాడా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. నిందితుణ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఈ విషయమై అతణ్ని ఆరా తీస్తున్నారు. మరోవైపు బంగారు నగలను తక్కువ ధరకు అమ్ముతామంటూ మోసం చేస్తున్న నెల్లూరు జిల్లా వాసులను నిర్మల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంగం మండలం రాళ్లచెలికకు చెందిన మల్యాద్రి అనే వ్యక్తి, అతడి భార్య సుభాషిణి కూలీ పనులు చేసుకుని జీవిస్తుంటారు. అయితే అది సరి పోక నకిలీ బంగారం తయారు చేసి మోసం చేయటం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే తెలంగాణలోని నిర్మల్ సోన్ మండలం గాంధీనగర్‌లో ముగ్గురికి తక్కువకే బంగారు ఆభరణాలు అమ్ముతామ ని ఆశ చూపించారు. తులం రూ.20 వేలకే ఇస్తామ ంటూ వారికి10 తులాల నకిలీ బంగారు ఆభరణాలను రూ.2 లక్షలకు అంటగట్టారు. అయితే ఆ తర్వాత బంగారాన్ని పరీక్షించుకున్న నిర్మల్ వాసులు.. మోసపో యామని గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మంగళవారం నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ప్రెగ్నెన్సీ టైమ్‌లో ఈ ఆసనాలు వేస్తే..!

గర్భిణుల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గర్భంతో ఉన్న మహిళలు ముఖ్యంగా రెండో, మూడో త్రైమాసికాల్లో కొన్ని యోగాసనాలు ప్రాక్టీస్ చేస్తే.. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు జరగుతుందని నిపుణులు అంటున్నారు. యోగా ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే.. వెన్నునొప్పి, వాపు, నిద్రలేమి వంటి సమస్యలను దూరం చేయడానికి సహాయపడుతుంది. అయితే, గర్భిణులు యోగాసనాలు ప్రాక్టీస్ చేసే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మేలు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రాక్టీస్ చేస్తే.. సురక్షితం అని గుర్తుంచుకోండి. ప్రెగ్నెన్సీ సమయంలో ఏ యోగాసనాలు ప్రాక్టీస్ చేస్తే తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మంచిదో ఈ స్టోరీలో చూసేయండి.

వృక్షాసనం.. సుఖ ప్రసవం కావడానికి కటి వలయం, పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారడం ఎంతో అవసరం. వృక్షాసనం వల్ల ఈ రెండు ప్రయోజనాలు చేకూరతాయి. అలాగే మానసిక ప్రశాంతతకు, శరీరం బ్యాలన్స్ అవడానికీ వృక్షాసనం తోడ్పడుతుంది.

ఇలా వేయండి.. వృక్షాసనం వేయడానికి.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు











**వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి.**

కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచిది..

ఉష్ట్రాసనం.. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు ఉష్ట్రాసనం ప్రాక్టిస్ చేస్తే.. వెన్నెముకకు చక్కటి సపోర్ట్ లభిస్తుంది, భుజాలు, ఛాతీ, పిరుదులు.. వంటివి ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. ఇక డెలివరీ సమయంలో బేబీని బయటికి నెట్టేటప్పుడు కాళ్లు ఎంత ఫ్లెక్సిబుల్‌గా ఉంటే మనపై ఒత్తిడి అంత తగ్గుతుంది.

ఇలా వేయండి.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. శరీరం సహకరించినంత వరకే వంగండి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి.

వీరభద్రసనం.. ఈ భంగిమను సాధన చేయడం వల్ల కటి వలయంలోని కండరాలకు చక్కటి వ్యాయామం అంది అవి మరింత దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. తద్వారా ప్రసవం సమయంలో ఇబ్బందులు రావు.

ఇలా వేయండి.. రెండు కాళ్లూ కొంచెం దూరంగా పెట్టి సౌకర్యంగా ఉండేట్లు చూసుకోవాలి. ఎడమ పాదాన్ని వెనుకవైపునకు జరపాలి. కుడికాలు అలానే ఉండాలి. పిరుదులను వీలైనంత కిందికి వంచి, కుడి మోకాలిని 90 డిగ్రీలు వంచాలి. ఎడమ మోకాలు వంచకుండా తిన్నగానే ఉండాలి. రెండు చేతులూ భుజాలకు సమాంతరంగా చాచి ఉంచి ముందుకు చూస్తుండాలి.

వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి. రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించి, రక్తప్రసరణను క్రమబద్ధీకరించి, జీవక్రియల్ని వేగవంతం చేస్తాయివి! ఈ క్రమంలో సాధారణంగా ఊపిరి తీసుకుంటూ ఒక్కో భంగిమలో సుమారు 10 సెకన్ల పాటు ఉండాలి.

---

# పిల్లలకి జ్ఞాపకశక్తి పెరగాలంటే...









చదివే పిల్లలకి జ్ఞాపకశక్తి ఉండడం వల్ల వారు చదువులో ముందుడడమే కాదు. జీవితంలోనూ ముందుంటారు. మరి అలా జ్ఞాపకశక్తి పెరగాలంటే వారికి మంచి పోషకాహారం ఇవాలి అందులో భాగంగానే నేడు పిల్లల జ్ఞాపకశక్తిని పెంచే ఫుడ్స్ గురిచి తెలుసుకుందాం.

బ్లూ బెర్రీస్.. బెర్రీస్‌లో బ్లూ బెర్రీస్ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. పరిశోధన ప్రకారం, బ్లూ బెర్రీస్ ఆంథోసైనిన్స్ ఉత్తమ సహజ వనరులు. ఈ సమ్మేళనం బ్రెయిన్లోని న్యూరాన్లు తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి హెల్ప్ చేస్తుంది.

బ్రకోలీ.. పిల్లలకి బ్రకోలీ ఇవ్వడం కూడా చాలా మంచిది. దీనిలో విటమిన్ కె పుష్కలంగా ఉండి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. బ్రకోలీ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీని వల్ల శరీరం కేంద్ర నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సాయపడుతుంది.

డ్రైఫ్రూట్స్.. నట్స్, డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. రోజూ కొన్ని డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాంసకృత్తులు, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా వాల్‌నట్స్, పిస్తాలు, బాదం, జీడిపప్పులు పిల్లలకి తినిపించండి. దీని వల్ల పిల్లల నాడీ వ్యవస్థని ఆరోగ్యంగా ఉండడానికి డ్రై ఫ్రూట్స్ హెల్ప్ చేస్తాయి. చేపలు.. పిల్లలకి ఇచ్చే బెస్ట్ ఫుడ్స్‌లో చేపలు కూడా ఉంటాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌ని కలిగి ఉన్న చేప పిల్లల అభివృద్ధికి చాలా మంచిది. ఈ కొవ్వు ఆమ్లాలు బ్రెయిన్ డెవలప్‌మెంట్, పనితీరుకి చాలా మంచిది. ఒమేగా 3 అధికంగా ఉండే ఆహారాలు పిల్లలకి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కాబట్టి, పిల్లలకి రెగ్యులర్‌గా చేపలని తినిపించొచ్చు.

ఆకుకూరలు.. పిల్లలకు ఆకుకూరలు పెట్టడం చాలా మంచిది. ఆకుకూరలు జీవక్రియని పెంచుతాయి. ఇది త్వరగా జీర్ణమవుతుంది. శరీరానికి పోషకాలను అందిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పాలకూరలో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచే విటమిన్లు, ఖనిజాలకి మూలం.

గుడ్డు.. పిల్లలకి ప్రతిరోజూ గుడ్లు ఇవ్వడం చాలా మంచిది. గుడ్డులో ప్రోటీన్ ఉంటుంది. ఇది పిల్లలకి పెట్టడం వల్ల వారికి శక్తి పెరుగుతుంది. కోడిగుడ్డు పచ్చ సొనలో కోలిన్ పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు గుడ్లలో ఫోలేట్, ఫాస్ఫరస్, కాల్షియం, జింక్, సెలీనియంతో పాటు విటమిన్స్ ఎ, బి2, బి5, బి6, డి, ఇ, కెలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌ని ప్రోత్సహిస్తాయి.

# విటమిన్ డి అందాలంటే ఇవి తినండి..




బాడీలో విటమిన్ డి లోపం కారణంగా చాలా సమస్యలు వస్తాయి. విటమిన్ డి లోపం ప్రపంచ జనాభాలో 13 శాతం వరకూ ఎఫెక్ట్ చేస్తుంది. అందుకే అసలు విటమిన్ డి ఎందుకు అవసరం. రోజు ఎంత తినాలో ఎలా సమస్యని అధిగమించాలో ఇప్పుడు చూద్దాం.










విటమిన్ డి లోపం ఎందుకొస్తుంది..

విటమిన్ డి అంటే.. విటమిన్ డి కొవ్వులో కరిగే విటమిన్ ఇది కాల్షియం శోషణకి చాలా ముఖ్యమైనది. విటమిన్ డి ఆరోగ్య కణాల పెరుగుదలకు, ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తుంది. దీని వల్ల ఎముకల బలంగా మారతాయి. పిల్లల్లో రికెట్స్ వ్యాధిని రాకుండా చేస్తుంది. వయసు ఎక్కువగా ఉన్నవారిలో బోలు ఎముకల సమస్య నుంచి కాపాడుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది.

రోజుకి ఎంత విటమిన్ డి.. నేషనల్ అకాడమీ ఆఫ్ మెడిసిన్ 600-800 సరిపోతుందని చెబుతోంది. రోజుకి 4000 విటమిన్ డి తీసుకోవడం చాలా మందికి అవసరమని చెబుతున్నారు. అయితే, కొంతమందికి రక్తస్థాయిలను పెంచడానికి తాత్కాలికంగా ఎక్కువ మోతాదులో అవసరం కావొచ్చు. నాన్ టాక్సిక్ అయినప్పటికీ, 4000 యొక్క దీర్ఘకాలిక మోతాదులు ఉత్తమంగా నివారించబడతాయి.

ఎండకి ఎందుకు ఉండాలంటే.. సూర్యరశ్మిని విటమిన్ డి అంటారు. సూర్యుని నుండి లభించే ఉత్తమ పోషకాల్లో ఒకటి. ఎండలో మనం ఉన్నప్పుడు విటమిన్ డి లభిస్తుంది. సూర్యుని నుండి లభించే ఎండ మనం ఆహారం ద్వారా తీసుకున్నదానికంటే రెండు రెట్లు ఎక్కువ. అయినా, ముదురు రంగు ఉన్నవారు మెలనిన్ ఉత్పత్తి పెరగడం వల్ల విటమిన్ డి ఉత్పత్తి తగ్గుతుంది. వృద్ధాప్యం తర్వాత చర్మంలో విటమిన్ డి సహజంగా తగ్గుతుంది. ఎండ ఉన్న ప్రదేశాల్లో ఉన్నవారికి విటమిన్ డి లోపం ఉండదు. రోజుకి ఎంతసేపు ఎండలో.. రోజువారీ విటమిన్ డి కోసం కేవలం 8 నుంచి 15 నిమిషాల వరకూ ఎండలో ఉంటే చాల్నా. ముదురు రంగు ఉన్నవారికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే, 15 నిమిషాల కంటే ఎక్కువసమయం ఉండొద్దు. వీటితో పాటు కొన్ని ఫుడ్స్ తినాలి. అవేంటో చూద్దాం.

ఫ్యాటీ ఫిష్.. సీ ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. చేపల రకాన్ని బట్టి విటమిన్ డి కంటెంట్ మారుతుంది. అందులో ట్యూనా చేప, మాకేరెల్, గుల్లలు, రొయ్యలు, సార్డినెస్, అంకోవిస్, వీటన్నింటిలో ఒమేగా 3 ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగుల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా అడవీ ప్రాంతంలో పెరిగిన పుట్టగొడుగుల్లో విటమిన్ డి అధిక స్థాయిలో ఉంటుంది. విషపూరిత కారకాలను నివారించడానికి నేచురల్ పుట్టగొడుగులని తినడం మంచిది. గుడ్లు.. సహజంగానే విటమిన్ డి లభించే ఫుడ్స్‌లో గుడ్డు సొన కూడా ఒకటి కోడి జాతిని బట్టి గుడ్లలో విటమిన్ డి పరిమాణం మారు తుంది. కాబట్టి, కచ్చితంగా రోజుకి ఓ గుడ్డు తినడం మంచిది. వీటితో పాటు.. ఆవుపాలు, సోయా పాలు, బాదం పాలు, పత్తి పాలు వంటి ప్లాంట్ బేస్డ్ మిల్క్ ప్రోడక్ట్స్, నారిం జరసం, ధాన్యాలు, పెరుగు, విటమిన డి టోఫు వంటి ఫుడ్స్‌లోనూ ఉంటుంది.

# బాదం నూనెతో..









బాదం నూనెతో.. ప్రకాశవంతమైన చర్మం, ఒత్తైన జుట్టు మీ సొంతం..!

అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్ డేస్ ఎ లాప్‌టాప్స్, స్మార్ట్ వాచీలు, హెడ్ ఫోన్స్ ఇంకా మరెన్నో వాటిపై 65% వరకు తగ్గింపు మచ్చలేని, మృదువైన, ప్రకాశవంతమైన చర్మం.. ఒత్తైన, పట్టులాంటి పొడవైన జుట్టు కావాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అయితే, కాలుష్యం, ధూళి, దుమ్ము, సూర్యకిరణాలు, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చర్మ, కేశ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఆ కారణాల వల్ల చర్మం, జుట్టు నిస్తేజంగా, నిర్జీవంగా మారుతుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టి, అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బాదం నూనె సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే విటమిన్ 'ఇ', ఎ, మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్స్, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు మీ సౌందర్యాన్ని రక్షిస్తాయి.

చర్మ సమస్యలు దూరం.. చర్మంపై అప్లై చేసుకోవడానికి స్వీట్ బాదం నూనె మాత్రమే వాడాలని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ బాదం నూనెలో హైపోఅలెర్జెనిక్ గుణాలు ఉంటాయి. బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది స్కిన్ ఇన్ఫ్లమేషన్, వాపు, చికాకు, దురద వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

మెరిసే చర్మం మీ సొంతం.. చర్మానికి రోజూ బాదం నూనె అప్లై చేసుకుంటే.. ప్రకాశవంతమైన, మృదువైన చర్మాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో మెండుగా ఉండే విటమిన్ ఇ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీన్ని తరచూ చర్మానికి అప్లై చేసుకుంటే.. చర్మం ఛాయ కూడా మెరుగుపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

ముడతలు మాయం.. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.

డార్క్ సర్కిల్స్ దూరం.. ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య డార్క్ సర్కిల్స్. రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెను కళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తగ్గుతాయి.

చర్మం తాజాగా మారాలంటే.. కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. మీ చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచుకో వాలంటే.. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.






హెయిర్ డ్యామేజ్ అయితే.. సూర్య కిరణాలు, కాలుష్యం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం , ఆలివ్ నూనెల్ని సమభాగాలుగా తీసుకొని మిక్స్ చేయండి. ఈ నూనెతో కుదుళ్లను మర్దన చేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండు సార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.. బాదం నూనె హెయిర్ గ్రోత్కు అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిం చడమే కాదు.. కేశాలకు కాంతినందిస్తుంది, మృదు వుగా మారుస్తుందని అంటున్నారు . వారానికి కనీసం రెండుసార్లు ఈ నూనెతో తల మర్దన చేసుకుని తలస్నానం చేస్తే.. ఒత్తైన జుట్టు సొంతం చేసు కోవచ్చు.

# ఫ్లాపుల్లో అండగా నిలబడిన స్నేహితుడు



"కెరీర్ ఆరంభంలో వరుస విజయాలొచ్చాయి. కానీ ఒక తప్పు వల్ల ఓ ఫ్లాప్ వచ్చింది. ఆ వెంటనే సినిమాలపై గ్రిప్ కోల్పోయాను. అప్పట్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ అండగా నిలిచాడు. అప్పటివరకు ఆయనెవరూ కూడా నాకు తెలీదు. సక్సెస్‌లో చాలామంది చేరుతారు. కానీ ఫెయి ల్యూర్‌లో తోడుగా నిలిచిన నా ఆత్మబంధువు త్రివిక్రమ్," అని భావోద్వేగంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్. "పెద్ద డైరెక్టర్లు లేని కారణంగా ఎక్కువగా రీమేక్‌లే చేశా. నన్ను నమ్మిన వారిని కాపాడుకోవాలంటే డబ్బు అవసరం. అందుకే ఆ నిర్ణయం తీసుకున్నా," అని తెలిపారు.

కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునేవాడే అసలైన స్నేహితుడు.. త్రివిక్రమ్ తనకు దేవుడిచ్చిన ఫ్రెండ్ అని అన్నారు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్. హైదరాబాద్‌లో నిర్వహించిన 'హరిహర వీరమల్లు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తన సినీ కెరీర్ గురించి, పడిన కష్టాల గురించి చెబుతూ పవన్ ఎమోషనల్ అయ్యారు. 'కెరీర్ మొదట్లోనే వరుసగా హిట్లు కొట్టాను. ఆ సమయంలో నేను ఓ తప్పు చేయడం వల్ల ఫ్లాప్ వచ్చింది. దీంతో సినిమాలపై గ్రిప్ కోల్పోయా. ఎలాంటి స్క్రిప్ట్ ఎంచుకోవాలో అర్థం కాలేదు. అప్పుడు నాకు అండగా నిలబడ్డాడు త్రివిక్రమ్ శ్రీనివాస్ . అప్పటివరకు తానెవరో కూడా నాకు తెలీదు. కానీ నా కోసం అండగా నిలబడి 'జల్సా' తీశాడు. దీంతో నేను మళ్లీ పుంజుకోగలిగాను. సక్సెస్‌లో ఉన్నప్పుడు ఎవరైనా వెతుక్కుంటూ వస్తారు. కానీ అపజయాల్లో నన్ను వెతుక్కుంటూ వచ్చిన నా మిత్రుడు, ఆత్మబంధువు త్రివిక్రమ్ శ్రీనివాస్. నాకు పెద్ద డైరెక్టర్లు లేరు. అందుకే నేను ఎక్కువగా రీమేక్ సినిమాలు చేస్తున్నాను. కొత్త సినిమాలు చేసి ఒకవేళ ఫ్లాప్ అయితే నన్ను నమ్ముకున్న వారి పరిస్థితి ఏంటి అని ఆలోచిస్తా. నా పార్టీని నడపాలి. కుటుంబాన్ని పోషించాలి. నిర్మాతలను కాపాడుకోవాలి. ఇన్నీ చేయాలంటే దానికి డబ్బులు కావాలి. రీమేక్‌లు చేస్తే ఎంతో కొంత డబ్బులు కచ్చితంగా వస్తాయని వాటిని చేశా' అని భావోద్వేగంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్. 'సినీ ఇండస్ట్రీకి వచ్చి సుమారు 30 ఏళ్లు అయిపోయింది. నాకు వయసు పెరిగిందేమో గానీ గుండెల్లో చేవ మాత్రం అలాగే ఉంది. 'గబ్బర్‌సింగ్' టైమ్ అన్నా ఒక్క హిట్టు ఇవ్వమని ఓ ఫ్యాన్ రిక్వెస్ట్ చేశాడు. అప్పుడు హరీశ్ శంకర్ వల్ల ఆ కోరిక తీరింది. 'హరిహర వీరమల్లు' కూడా చాలా క్లిష్టమైన టైమ్‌లో చేశాను. 'జానీ' ఫెయిల్ అయినప్పుడు కూడా ఫ్యాన్స్ నన్ను వదిలిపెట్ట లేదు. నేనెప్పుడూ బంధాలకే విలువ ఇస్తాను. కానీ ఇప్పుడు అన్ని బంధాలు ఆర్థికంగానే ముడిపడి ఉన్నాయి. నాకు ప్రధానితో కూడా చనువు ఉంది. అలాగని డబ్బులు రావు కదా. రికార్డులు కొట్టాలని నేను సినిమాల్లోకి రాలేదు. అసలు నటన నా లక్ష్యమే కాదు. సాధారణ వ్యక్తిగా జీవించాలన్నది నా కోరిక. కానీ అలా జరగలేదు. దీనికి నా అభిమానులే కార ణం. నా గుండె ల్లో అభిమానులు తప్ప ఎవరూ లేరు.' అన్నారు పవన్ కళ్యాణ్

# ఓటీటీలోకి వచ్చేస్తోన్న 'కన్నప్ప'

'కన్నప్ప' ప్రమోషన్లలో ఓటీటీ డీల్‌ను రిజెక్ట్ చేశానని ప్రకటించిన మంచు విష్ణు.. ఇప్పుడు యూటర్న్ తీసుకున్నట్టు కనిపిస్తోంది. జూన్ 27న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం.. జూలై 25న అంటే నెల రోజులు కూడా పూర్తవకముందే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. ప్రారంభంలో 10 వారాల తర్వాతే ఓటీటీలో విడుద ల చేస్తామన్న విష్ణు నిర్ణయాన్ని అప్పట్లో అంతా ప్రశంసిం చారు. కానీ థియేటర్లలో చిత్రం ఆడకపోవడంతో మనసు మార్చుకున్న ట్టు అర్థమవుతోంది. ఈవిషయంపై మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

మంచు విష్ణు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి నటించిన ' కన్నప్ప ' చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మోహన్‌బాబు, శరత్ కుమార్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, మధుబాల తదితర స్టార్లు నటించడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. అందుకు తగినట్లుగానే తొలిరోజు కాస్త మంచి కలెక్షన్లే రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు నుంచే చతికిలపడిపోయింది. దీనికంటే వారం రోజుల ముందు రిలీజైన 'కుబేర' కంటే తక్కువగా దే కలెక్షన్లలో ఢీలా పడిపోయింది. ఈ సినిమాని లేపాలని విష్ణు, మోహన్‌బాబు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి సాధువుల కోసం ప్రత్యేక షో వేయించి వాళ్లు చెప్పిన టాక్‌ని ప్రచారం చేసుకున్నా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు పట్టించుకోలేదు. సుమారు రూ.200 కోట్లతో తెరకెక్కించిన ఈ చిత్రం కనీసం రూ.50 కోట్లు కూడా రాబట్టలేకపోయింది.

ఈ చిత్ర ప్రమోషన్లలో మంచు విష్ణు మాట్లాడుతూ.. 'కన్నప్ప'కు ఓటీటీ డీల్ వస్తే తాను రిజెక్ట్ చేశానని తెలిపారు. థియేటర్లో రిలీజైన 10 వారాల తర్వాతే ఓటీటీలోకి వచ్చేలా డీల్ చేసుకుంటామన్నారు. దీంతో అప్పట్లో విష్ణు ధైర్యాన్ని పలువురు కొనియాడారు. ఓటీటీల విషయంలో విష్ణు తీసుకున్న నిర్ణయం కరెక్టని అన్నారు. తీరా థియేటర్లలో 'కన్నప్ప' తేడా కొట్టేసరికి విష్ణు కూడా మనసు మార్చుకున్నారు. జూన్ 27న రిలీజైన ఈ చిత్రం జులై 25న అమెజాన్ ప్రైమ్‌లోకి వచ్చేస్తోంది. నెల రోజులు తిరగకముందే ఈ సినిమా ఓటీటీలోకి రావడం చర్చనీయాంశమైంది. అయితే దీనిపై 'కన్నప్ప' మేకర్స్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై మంచు మోహన్ బాబు, మంచు విష్ణు కలిసి 'కన్నప్ప' చిత్రాన్ని నిర్మించారు మహా భారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దీనికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్నీ ఈ చిత్రంపై అంచనాలు పెంచాయి. ముఖ్యంగా ప్రభాస్ 'రుద్ర' అనే పాత్రలో నటించడంతో దీనిపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. అయితే వాటిని నిలబెట్టుకోవడంలో ఈ చిత్రం విఫలమైంది. 'తిన్నడు' కథకి అనవసర హంగులు జతచేసి కథని పక్కదారి పట్టించారని, తొలి భాగంలో మితిమీరిన రొమాన్స్ చిరాకు తెప్పించిందని, భక్తి కథని కాస్తా రక్తి కథగా మార్చేశారని నెటిజన్లు మండిపడ్డారు.





బోల్డ్ ఫ్యాషన్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉండే ఉర్ఫీ జావేద్ ఇప్పుడు ఓ డిఫరెంట్ ట్రాన్స్ఫర్మేషన్‌తో వార్తల్లోకెక్కారు. గతంలో వేసుకున్న ఫేస్ ఫిల్లర్స్ తప్పుగా ఉన్నాయని గుర్తించి, వాటిని డిస్సాల్వ్ చేయించుకుంది. ఈ ప్రక్రియ బాధాకరమైనదైనా, సహజంగా మారాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మంచి డాక్టర్‌ని వెతకడం సంప్రదించడం చాలా ముఖ్యమని.. మోసపూరిత క్లినిక్స్‌కి వెళ్లొద్దని సూచించారు. ఉర్ఫీ గుర్తుపట్టలేనంతగా మారిపోయినా, తన ధైర్యం పట్ల నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. ఉర్ఫీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిత్ర విచిత్రమైన కాస్ట్యూమ్స్ ధరిస్తూ జనాల్లో ఎలాంటి జంకు లేకుండా తిరుగుతూ సెలబ్రెటీ అయిపోయింది బాలీవుడ్ బ్యూటీ ఉర్ఫీ జావేద్ . హిందీ బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన ఈ మధ్యప్రదేశ్ అమ్మాయి ధరించే వెరైటీ దుస్తులకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె వేసుకునే కాస్ట్యూమ్స్ చూస్తే అసలు ఇలాంటివి కూడా వేసుకుంటారా అనిపించకమానదు. తన గురించి ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా తనకు నచ్చిందే చేస్తుంది, నచ్చినట్లు ఉంటుంది. శ్రీశ్రీ.. కాదేదీ కవితకు అనర్హం అంటే.. ఉర్ఫీ మాత్రం కాదేదీ డ్రెస్‌కు అనర్హం అంటూ తన పంథాలో సాగిపోతుంటుంది. తన అందాలతో రెచ్చిపోతూ

# గుర్తుపట్టలేనంతగా మారిపోయిన బోల్డ్ బ్యూటీ..

కుర్రకారును అలరించే ఉర్ఫీ.. తాజాగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. తన లిప్ ఫిల్లర్ రిమూవల్ సమయంలో తీసిన వీడియోను షేర్ చేయగా అందులో అందవిహీనంగా కనిపిస్తోంది. మొహమంతా ఉబ్బిపోయి గుర్తుపట్టలేని విధంగా మారిపోయిది. ఉర్ఫీ జావేద్ 9ఏళ్ల క్రితం లిప్ ఫిల్లర్స్‌ని ట్రై చేసింది. అది బెడిసికొట్టడంతో పెదాలు దారుణంగా మారిపోయింది. తాజాగా వాటిని మరో డాక్టర్ సాయంతో తీసివేయిం చుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోను ఉర్ఫీ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ 'ఇది ఫిల్టర్ కాదు' అంటూ క్యాప్షన్ ఇవ్వగా తెగ వైరల్ అయింది. అందులో కనిపించిన ఉర్ఫీ పూర్తిగా మారిపోయిన రూపంలో కనిపించింది. ఆమెని చూసిన వాళ్లు గుర్తుపట్టలేకపోయారు. ఇదే విషయాన్ని ఆమె స్పష్టం చేస్తూ తన ముఖానికి వేసుకున్న ఫేస్ ఫిల్లర్స్ వల్ల అసహజంగా మారిపోయానని, అవి తప్పుగా వేశారని గుర్తించి ఇప్పుడు తొలగించుకున్నానని చెప్పింది.

'ఫిల్లర్స్ డిస్సాల్వ్ చేయడం ఎంత బాధాకరమో అంతే అవసరం కూడా. ఇది చాలా బాధతో కూడిన ప్రక్రియ. అయినా సరే మళ్లీ సహజంగా ఉండేలా వేయించుకుంటా. నేను ఫిల్లర్స్‌కి వ్యతిరేకం అనుకోకండి. కానీ మంచి డాక్టర్ దగ్గర వేయించుకో వడం ముఖ్యం. మోసపూరిత క్లినిక్‌లో వేయించుకోవడం వల్లే నాకు ఇలాంటి పరిస్థితి ఎదురైంది. చివరికి డాక్టర్ రిక్సన్‌ని కలవడంతో నా సమస్యకు పరిష్కారం దొరికింది' అని ఇన్‌స్టాలో రాసుకొచ్చింది ఉర్ఫీ. ఈ మార్పు ద్వారా ఉర్ఫీ అందరికీ ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చింది. "మీరు బ్యూటీ ట్రీట్మెంట్లు చేయించుకునే ముందు ఒక సర్టిఫైడ్, నిపుణులైన డాక్టర్‌ను మాత్రమే సంప్రదించండి. మోసం చేసే క్లినిక్స్‌కి వెళ్తే జీవితాంతం బాధపడాల్సి రావచ్చు" అంటూ హెచ్చరించింది. ఇలాంటి వాటి పట్ల ధైర్యంగా అవగాహన కల్పించినందుకు చాలామంది నెటిజన్లు ఆమెను ప్రశంసిస్తున్నారు.

# యుద్ధమే చేశా..

'హరిహర వీరమల్లు' విడుదల సందర్భంగా డైరెక్టర్ క్రిష్ భావోద్వేగంగా స్పందించారు. "వీరమల్లు నిశ్శబ్దంగా కాదు.. సంకల్పంతో వస్తోంది. ఈ ప్రయాణం పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్ల అండతోనే సాధ్యమైంది," అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. చిత్రంలో తొలుత దర్శకుడిగా ఉన్న క్రిష్ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండటంతో తప్పుకున్న సంగతి తెలిసిందే. పవన్ తాజా ఈవెంట్లో క్రిష్‌ను మెచ్చుకోగా, క్రిష్ కూడా హుందాగా స్పందించడం పరిశ్రమలో పాజిటివ్ మూడ్‌కు ఉదాహరణగా నిలిచింది.

పవన్ కళ్యాణ్ , నిధి అగర్వాల్ జంటగా ఏఎం రత్నం నిర్మాణంలో తెరకెక్కిన ' హరిహర వీరమల్లు ' చిత్రం విడుదలకు సిద్దమైంది. ఐదేళ్లుగా సెట్స్ మీదున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జులై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం ఉదయం ప్రెస్‌మీట్, సాయంత్రం శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడిపై ప్రశంసలు కురిపించారు. 'క్రిష్ ఈ స్క్రిప్ట్ నాకు వినిపించినప్పుడే ఇది చాలా లోతైనదని అర్థమైంది. కృష్ణా తీరంలో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తానుల దగ్గరికి ఎలా వచ్చింది.. ఆ తర్వాత దాని ప్రయాణం ఎటు కొనసాగింది అన్న నేపథ్యంలో జరిగే కథ ఇది. క్రిష్ జాగర్లమూడి మంచి కాన్సెప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి' అంటూ పవన్ మాట్లాడారు. ప్రీ రిలీజ్ ఈవెంట్లోనూ ఆయన క్రిష్ ప్రస్తావన తీసుకొచ్చి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా తాజాగా క్రిష్ జాగర్లమూడి 'హరిహర వీరమల్లు' చిత్రంపై స్పందిస్తూ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "వీరమల్లు' ఇప్పుడు ప్రపంచంలోకి అడుగుపెడుతోంది. నిశ్శబ్దంగా కాదు.. సంకల్పంతో. ప్రతి ఫ్రేమ్ వెనుకా చరిత్ర ప్రాధాన్యత, జ్వలించే అభిమానం ఉంది. ఈ ప్రయాణం ఆత్మతో కూడిన ఇద్దరు మహానుభావుల కారణంగానే సాధ్యమైంది. పవన్ కళ్యాణ్ గారు ఓ అసాధారణ శక్తి. సాధారణంగా కెమెరాలు పట్టలేని అగ్ని ఆయనలో ఉంది. ఆ శక్తికి మూలం ఓ సంకల్పం. ఆ అంకిత భావమే 'హరిహర వీరమల్లు'కి శరీరాన్ని, ఆత్మను ఇచ్చింది. ఈ చిత్రానికి ఊపిరి ఇచ్చింది ఆయనే. ఇక ఏ.ఎం. రత్నం గారు భారతీయ సినిమాకి కొన్ని గొప్ప అనుభవాలను అందించిన ఆర్కిటెక్ట్. భారీగా ఆలోచించడం, గందరగోళానికి గురికాకపోవడం, విశ్వాసంతో సినిమాల్నినిర్మించడం.. ఇవన్నీ ఆయనలోని సుగుణాలు. 'హరిహర వీరమల్లు' ఈరోజు ఈ స్థాయికి రావడానికి ఆయనే కారణం. ఈ సినిమాకు డైరెక్టర్‌గానే కాకుండా ఓ చరిత్ర పరిశోధకుడిగా, నమ్మలేని నిజాల్ని తవ్వితీసే సాధకుడిలా, ఓ ప్రపంచాన్ని నిర్మించాలన్న కలతో ముందగుడు వేసేవాడిగా, వినోదాన్ని, విజ్ఞానాన్ని సమకూర్చే సినిమా మీద నమ్మకం ఉన్నవాడిగా నాకొక పెద్ద యుద్ధాన్నే పరిచయం చేసింది. 'హరిహర వీరమల్లు' రిలీజ్ సందర్భంగా ఇద్దరు లెజెండ్స్ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్లకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అంటూ క్రిష్ జాగర్లమూడి పేర్కొన్నారు.

సాధారణంగా సినిమాల నుంచి డైరెక్టర్ గానీ నటీనటులు గానీ మధ్యలో తప్పుకుంటే ఎదుటివారిపై విమర్శలు చేస్తూ రచ్చకీడుస్తుంటారు. అయితే 'హరిహర వీరమల్లు' విషయంలో మాత్రం ఇలా జరగకపోవడం ఆసక్తికరంగా మారింది. ప్రాజెక్టు ఆలస్యం అవుతోందన్న కారణంగా క్రిష్ మధ్యలోనే తప్పుకుని అనుష్కతో 'ఘాటి' చిత్రాన్ని తెరకెక్కించారు. దీంతో ఆయన స్థానంలో ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ డైరెక్షన్ బాధ్యతలు చేపట్టి 'వీరమల్లు' చిత్రాన్ని పూర్తిచేశారు. పవన్ తాజాగా ఈవెంట్లో మాట్లాడుతూ క్రిష్‌పై ప్రశంసలు కురిపించగా.. ఆయన కూడా అంతే హుందాగా వ్యవహరిస్తూ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపిస్తూ పోస్టు పెట్టారు.





# ఎంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు

ఓ ఒక్క మనిషి ఇష్టాఇష్టాలు వేరే మనిషితో మ్యాచ్ అవ్వవు. అయ్యాయి అని అనుకోవడం అపోహ మాత్ర మే. లేదబ్బా.. మా ఇద్దరివీ అవుతున్నాయి అని చాలా మందికి అనిపించొచ్చు కానీ.. అలా అయ్యాయని అనుకోవడంలోనే అభిప్రాయాలను పంచుకోవడం ఉంటుంది. ఒకర్నొకరు అర్థం చేసుకోవడం ఉంటుంది. భార్యకి ఒక డ్రెస్ నచ్చొచ్చు.. అది ఆమె ఎంతో ఇష్టపడొచ్చు. కానీ భర్తకి ఆ కలర్ అంటే అస్సలు ఇష్టం ఉండదు. కానీ.. నచ్చలేదు అని నోటితో చెప్పకపో యినా కంటి చూపుతో అర్థం చేసుకుంటుంది ఆ భార్య.

అదే అర్థం చేసుకోవడం అంటే. అక్కడ ఆమె తగ్గింది. అతని అభిప్రాయానికి విలువనిచ్చింది. ఏ.. ఆవిడే తగ్గాలా? అతను తగ్గి నచ్చింది తీసుకోచ్చు కదా అని అనుకోవచ్చు కదా అని అనిపించొచ్చు. అలా తగ్గించుకున్నదే ఆమె ఒంటిపై ఉన్న ఆ డ్రెస్. అంటే ఇద్దరూ తగ్గుతున్నారు.. ఒకరి ఇష్టా ఇష్టాలను తెలుసు కున్నారు. వాటికి గౌరవం ఇస్తున్నారు. అందుకే వాళ్ల కాపురం అన్యోన్యంగా సాగుతుంది.

ఇప్పుడిదంతా ఎందుకు చెప్పడానికి బలమైన కారణమే ఉంది. ప్రెజెంట్ జనరేషన్‌లో కొత్త జంటల కాపురాలు కూలిపోవడానికి మెయిన్ రీజన్ ఏంటంటే.. 'దీనవ్వా తగ్గేదేల్యే' అని అనుకోవడమే. అలా అనుకోబట్టే కాపురాలు కూలిపోతున్నాయి. తగ్గడం అంటే మన ఇష్టాలను చంపుకోవడమే. మన ఇష్టాలను త్యాగం చేయడమే. కానీ ఆ త్యాగంలో కూడా ప్రేమను వెతుక్కోవచ్చు అని చెప్తుంది సందీప్ మాస్టర్ భార్య జ్యోతిరాజ్ . ఇది చాలామందికి రుచించకపోవచ్చు కానీ.. కాపురాన్ని నిలబెట్టుకోవాలని అనుకున్న వాళ్లకి మాత్రం.. ఆమె మాటలు మెడిసిన్‌లా పనిచేయచ్చు.

దాంపత్య జీవితం గురించి.. తన భర్త దగ్గర తాను తగ్గడం వల్ల నిలబెట్టుకున్న కాపురం గురించి.. జ్యోతి రాజ్ ఏం చెప్పారంటే.. మైడియర్ ఫ్యూచర్ జనరేషన్ యంగ్ కపుల్స్.. వివాహం, విడిపోవడం, విడాకులు గురించి.. నా సొంత అనుభవాల ద్వారా నేను ఒక సానుకూల సందేశాన్ని పెంచుకోవాలనుకుంటున్నాను. విడిపోవడమే ఎల్లప్పుడూ ఏకైక పరిష్కారం కాదు. కొన్నిసార్లు, ప్రశాంతంగా ఉండి, మీ భర్త మీ నుండి ఏమి ఆశిస్తున్నారో అర్థం చేసుకుని గౌరవించడం వలన మార్పు వస్తుంది. సంబంధం నిలబడాలంటే.. సహనం, అతనితోమనసు విప్పి మాట్లాడుకోవడం చాలా అవసర ం. మనం అనుభవించిన వాటి ద్వారా ఎదగడానికి ప్రయత్నిద్దాం. మా జంటని చూడగానే చాలామంది అనుకుంటారు. ఎంత మంచి జంట అని. వీళ్లు ఎప్పుడూ పక్క పక్కనే ఉంటారు. చక్కగా కలిసి డాన్స్ చేస్తారని అనుకుంటారు. కానీ.. నేను ఆయన పక్కన డాన్స్ చేయడానికి ఎంత కష్టపడాలి. ఎంత కష్టపడతానో నాకు మాత్రమే తెలుసు. అలా చూసి ఇలా డిసైడ్ చేసేస్తారు. నీకు మంచి మొగుడు దొరికాడు. పక్కనే ఉంటాడని అంటారు. కానీ మొగుడు మంచోడు అయ్యేది ఎప్పుడంటే మనం తగ్గినప్పుడే. ఆ మంచి వెనుక చాలా త్యాగాలు ఉంటాయి. మన కోసం వాళ్లు తగ్గుతుంటారు.. వాళ్ల కోసం మనం తగ్గాలి.

ఈ తగ్గడం అనేది.. ప్రేమ, ఒకర్నొకరు అర్థం చేసుకోవడంలోనే ఉంటుంది. పెళ్లికి ముందు ఏదైనా కానీయండి. కానీ పెళ్లి ఫిక్స్ అయ్యింది అంటే దిల్ ప్రాపర్టీ బిలాంగ్స్ టు.. అతనిదే. అది అంతే. అతనికి ఇచ్చేయాలంతే. వాళ్లే మన ప్రపంచం. ఆయన ఒక్కసారి నో అంటే అది నో అంతే. నీ డ్రెస్ బాలేదు అని నోటితో చెప్పకపోయినా కూడా.. కంటి చూపుకి ఒక భాష ఉంటుంది. అలా చూస్తే.. హెూ మా ఆయనకి ఇది నచ్చలేదు అని. వెంటనే ఛేంజ్ చేసేయాలంతే. ఇష్టం చూపించడం అంటే అంతే. అలాగే ఉంటుంది. ఆయనకి నచ్చలేదు అంటే నచ్చలేదు అంతే. బయటకు వచ్చినప్పుడు మ్యొగుడి దగ్గర నుంచి ఫోన్ వచ్చిందంటే భయపడాల్సిందే. ఆ రెస్పెక్ట్ ఉండాలి. మా ఆయన మంచోడు అనేది నిజమే కానీ.. దాని వెనుక చాలా అండర్‌స్టాండింగ్ ఉండాలి పెళ్లాలకి' అంటూ చెప్పుకొచ్చింది జ్యోతిరాజ్. అయితే ఆమె మాటలకు చాలామంది పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. మరికొంతమంది అయితే.. 'ఏ భర్త ఏం చెప్తే దానికి తలాడించాలా? భయపడాలా? వై.. ఎందుకు? అసలు మీరేం చెప్తున్నారు నెక్స్ట్ జనరేషన్‌కి? పేరెంట్స్‌తో ఉన్నన్నాళ్లూ నీ భర్త వచ్చాక నీ ఇష్టం అంటారు. తరువాత కూడా భర్త పర్మిషన్ తీసుకోవాలా? ఆ తరువాత పిల్లల పర్మిషన్ అంటారా? ఆడదాని బతుకు ఇంతేనా? ఇలాంటి సోకాల్డ్ భయాలను వీడండి' అంటూ ఓ వీరనారి జాతిని ఉద్దేశించి కామెంట్స్ సెక్షన్‌లో కామెంట్ పట్టగా.. అయితే నీ చావు నువ్వు చావు అని అంటూ ఆమెకి రిప్లైలు వస్తున్నాయి. మొగుడు మాట వినాలి.. పెళ్లం మాట మొగుడు వినేట్టు చేయాలి.. ఇచ్చిపుచ్చుకోవడంలో తప్పులేదని కొంతమంది అంటుంటే.. ఎందుకు వినాలంటూ వితండవాదానికి దిగుతూ కామెంట్ సెక్షన్‌లో పెద్ద చర్చే నడుస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,